PRGI NO: TGTEL/25/A2356
# మేకార్తి దినపత్రిక
శుక్రవారం 09-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 129 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

## సంక్రాంతికి టీజీఎస్ఆర్టీసీ
# సన్నద్ధం

- ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్‌న్యూస్
- సంక్రాంతికి 1,387 స్పెషల్ బస్సులు మీ కోసం
- ప్రయాణికులకు తీపికబురు చెప్పిన టీజీఎస్ఆర్టీసీ
- ప్రయాణికుల రద్దీ ఆధారంగా అవసరమైతే సర్వీసులు పెంచటానికి సన్నాహాలు



సంక్రాంతి పండగ కోసం సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ తీపికబురు అందించింది. ఈ పండగ సమయాల్లో ప్రయాణికులను గమ్యస్థానాలను చేరవేసేందుకు ఆర్టీసీ యజమాన్యం ప్రత్యేక బస్సులను షెడ్యూల్‌ను సిద్ధం చేసింది. అలాగే సంస్థకు ఆదాయాన్ని పెంచడంతో పాటు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇటీవల మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించినప్పటి నుంచి ప్రయాణీకుల సంఖ్య మరింత పెరిగింది.

## ఎక్కడో కూర్చొని... ఉచిత సలహాలు ఇస్తుంటారు



- విదేశాంగ మంత్రి జై శంకర్ ఘాటు వ్యాఖ్యలు
- తమకు వేల మైళ్ల దూరంలో ఉన్న ఆ దేశాలు ఉద్రిక్తతల సమయంలో ఆందోళన చెందినట్లు చెప్పాయి
- కానీ అవేవీ తమ సొంత ప్రాంతంలో జరుగుతున్న వాటిని పట్టించుకోవడం లేదు



## క్వార్టర్స్‌లో నెగ్గాం.. సెమీస్, ఫైనల్లోనూ మనదే గెలుపు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు
- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- యూరియా బస్తాలు దొరకడం లేదని రైతన్నలు చెబుతున్నారు
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కష్టాల్లేవ్
- ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే లైన్‌లలో చెప్పులు కనిపిస్తున్నాయి



## కుక్కలు కరిచే మూడ్‌లో ఉన్నాయని ముందే ఎవరూ ఊహించలేరు

- వీధి కుక్కల వివాదంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు
- అటు విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రైల్వేస్టేషన్లలో కుక్కకాటు కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబర్ 7న కీలక ఆదేశాలు జారీ
- ఏ కారణం చేతనైనా మళ్లీ వాటిని పట్టుకున్న ప్రదేశంలోనే వదిలేయొద్దు



## నెతన్యాహుకు ప్రధాని మోదీ ఫోన్

- ఉగ్రవాదంపై పోరు, ప్రాంతీయ పరిస్థితులపై చర్చలు
- ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు మోదీ ఫోన్ కాల్
- భారత్, ఇజ్రాయెల్ సంబంధాల గురించి చర్చలు
- నెతన్యాహు, ఇజ్రాయెల్ వాసులకు న్యూ ఇయర్ విషెస్ చెప్పిన భారత ప్రధాని

## నాడు ఇందిరమ్మ ధైర్యం నేడు మోదీ భయం



- 'తేడా గమనించండి సార్' అంటూ రాహుల్ ఫైర్!
- ట్రంప్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం
- 'సార్, ప్లీజ్ మిమ్మల్ని కలవొచ్చా' అని మోదీ అడిగారట
- పాత వీడియోతో ప్రధానిపై రాహుల్ విమర్శలు
- పన్నుల మోత, అపాచీ లేట్
- ట్రంప్ కేవలం మాటలతోనే కాదు, చేతల్లోనూ భారత్‌పై కఠినంగా ఉన్నారు

## మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు



ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న జాతరను సందర్శించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానం పలికారు.

ఈ సందర్భంగా.. తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. మరో ఇద్దరికి సిట్ నోటీసులు



- సీఎం రేవంత్ రెడ్డి సోదరుడికి సిట్ నోటీసులు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డికి నోటీసులు
- ఉదయం సిట్ ఎదుట హాజరుకావాలని నోటీసులు
- ప్రతిపక్ష నేతగా రేవంత్‌రెడ్డి ఉన్నప్పుడు కొండల్‌రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తింపు
- సిట్ కాస్తా కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌లాగా అయిపోయింది

హైదరాబాద్

ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. దర్యాప్తు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ముఖ్య నేతలు తెరపైకి వస్తున్నారు. ఇప్పటి వరకు పోలీస్ అధికారులు, ప్రైవేటు వ్యక్తుల చుట్టే తిరిగిన దర్యాప్తు, తాజాగా ప్రజాప్రతినిధుల వైపు మళ్లింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంల ఏర్పాటైన సిట్ కేసును వేగంగా దర్యాప్తు చేస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చింది. గురువారం ఉదయం హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ప్రతిపక్ష నేతగా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో - మిగతా 3లో

## ఆర్థిక భరోసాకు పెద్దపీట



- నేతన్నల జీవితాల్లో సంక్రాంతి వెలుగులు
- తెలంగాణ సర్కార్ అదిరిపోయే గుడ్ న్యూస్..
- వారికి రూ.లక్ష రుణ మాఫీ..
- అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా సతమతమవుతున్న చేనేత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఊహించని శుభవార్త
- ఏకంగా లక్ష రూపాయల వరకు రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటన
- వేల మంది నేతన్నలకు అండగా ప్రభుత్వం

హైదరాబాద్

తెలంగాణలోని చేనేత కార్మికుల జీవితాల్లో సంక్రాంతి వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నేతన్నలు తీసుకున్న రూ.లక్ష వరకు వ్యక్తిగత రుణాలను మాఫీ చేస్తున్నట్లు హ్యాండ్లూమ్, టెక్స్టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారికంగా ప్రకటించారు. అప్పుల భారం నుంచి కార్మికులను విముక్తం చేసి వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. ఈ రుణమాఫీ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6,784 మంది చేనేత కార్మికులు నేరుగా లబ్ధి పొందనున్నారు. 2017 నుండి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న రుణాల కోసం ప్రభుత్వం రూ. 27.14 కోట్లను మంజూరు చేసింది. దీనివల్ల గత కొన్నేళ్లుగా అప్పుల ఊబిలో ఉన్న నేతన్నలకు పెద్ద ఊరట లభించినట్లయింది. కేవలం రుణమాఫీకే పరిమితం కాకుండా చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. నేతన్నల భవిష్యత్తు అవసరాల కోసం అమలు చేస్తున్న చేనేత భరోసా, పొదుపు పథకాలకు ప్రభుత్వం ఏకంగా రూ. 303 కోట్లను కేటాయించింది. తీసుకున్న రుణాలపై వడ్డీ భారం తగ్గించేందుకు పావలా వడ్డీ పథకాన్ని - మిగతా 3లో

# మద్యం మిక్సింగ్ ముఠా గుట్టురట్టు





**139 ఖరీదైన మద్యం బాటిళ్ల సీజ్**

**136 ఖరీదైన మద్యం సీసాల స్వాధీనం**

**రూ.8 లక్షల మద్యం, సామాగ్రి సీజ్**

**ఐదుగురి అరెస్ట్, 3 స్కూటీ లు పట్టివేత**

ఖరీదైన మద్యం బాటిళ్లలో తక్కువ ధరలు కలిగిన మద్యాన్ని మిక్సింగ్ చేసి అధిక ధరలకు అమ్మకాలు జరిపే ముఠాను బుధవారం శంషాబాద్ డీటీఎఫ్ ఎక్సైజ్ సిబ్బంది దాడులు, తనిఖీలు నిర్వహించి పెద్ద మొత్తంలో మిక్సింగ్ మద్యంతో పాటు ముఠా సభ్యులను అరెస్టు చేశారు. ఐదుగురు ముఠా సభ్యుల వద్ద 139 ఖరీదైన మిక్సింగ్ మద్యం బాటిళ్లను, 136 ఖరీదైన మద్యం ఖాళీ సీసాలను, మూడు స్కూటీలను స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ ఏఈఎస్ శ్రీనివాసరెడ్డి, డీటీఎఫ్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సిబ్బంది ప్రకృతి, మల్లేష్, నెహ్రూ,గణేష్, సాయిశంకర్, శేఖర్‌లు గచ్చిబౌలి ఫ్లైఓవర్, ఇందిరానగర్ రూట్‌వాచ్ నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులు స్కూటీపై 15 బెన్‌విచ్ మద్యం బాటిళ్లను తీసుక వెలుతున్నారు. వాటిని పరీక్షించగా విలువైన మద్యం బాటిళ్లలో మిక్సింగ్ మద్యం ఉన్నట్ల గుర్తించి నిందితులను విచారించారు. తొలుతగా పట్టుబడిన దేశిని ప్రకాష్ గౌడ్, గద్వాల భరత్ అనే ఇద్దరిని అరెస్టు చేసి వారిని విచారించారు. ఈ మద్యం బాటిళ్లను ప్రకాష్ గౌడ్ తమ్ముడు అరవింద్ ఇంట్లోంచి తీసుక వస్తున్నామని తెలిపారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు కూకట్‌పల్లి హౌజింగ్ బోర్డులో నివాసముంటున్న అరవింద్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అధిక ధరలు కలిగిన అరవింద్ ఇంట్లో 46 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసు కున్నారు. అరవింద్‌ను విచారించగా ఒరిస్సాకు చెందిన బిచ్చిదేవ్ మహంతి అనే వ్యక్తి వద్ద మిక్సింగ్ బాటిళ్లను తయారు చేస్తామని తెలిపారు. మహంతి ఇంటికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా 54 మద్యం బాటిళ్లు లభించాయి. మహంతితోపాటు విక్రమ్ అనే వ్యక్తి సోదాలు నిర్వహించ గా 24 మద్యం బాటిళ్లు లభించాయి. ఇలా తీగలాగితే డొక్కంత కదిలి నట్లుగా ఖరీదైన మద్యం బాటిళ్లలో తక్కువ ధరలు కలిగిన రాయల్ స్టాగ్, ఇతర తక్కువధరలు కలిగిన మద్యాన్ని మిక్సింగ్ చేసి రూ.20 వేల బాటిల్‌ను రూ. పది వేలకు, అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసు కుంటున్నట్లు విచారణలో వెల్లడయ్యింది. ఈ ముఠాలోని ఐదుగురు బార్లలోను, వివిధ పంక్షన్లలో మద్యం సరఫరా చేస్తారని ఎక్సైజ్ పోలీస్ విచారణలో వెల్లడయ్యింది. బార్లలోను, ఇతర ప్రాంతాల్లో ఖరీదైన మద్యం బాటిళ్లను, డబ్బాలను ఖరీద్ చేసి కొనుగోలు చేసి అందులో తక్కువ ధరల మద్యాన్ని నింపి అమ్మకాలు జరుపుతున్న ముఠాగా ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. మద్యం బాటిళ్ల, తయారు చేసే సామాగ్రి కలిపి రూ.8 లక్షల మేరకు ఉంటుందని అంచనా వేశారు. కొందరు వ్యక్తులు తక్కువ ధరలకు ఎక్కువ ధరలు కలిగిన మద్యాన్ని ఇస్తామంటే నమ్మవద్దని, కొనుగోలు చేయవద్దని శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ కృష్ణ ప్రియ అన్నారు, ఇలాంటి అక్రమార్కులు ఎక్కువ ధరలు కలిగిన మద్యం బాటిళ్లలో తక్కువ ధరలు కలిగిన మద్యం కలిపి అమ్మకాలు జరుపు తున్నారని, మద్యం వినియోగదారులు లెవ్వరు ఆరోగ్యానికి హానీ చేసే ఇలాంటి లిక్కర్‌ను కొనుగోలు చేయవద్దని కోరారు. ఈ ముఠా గుట్టును రట్టు చేసిన డీటీఎఫ్ టీమ్‌ను రంగారెడ్డి డిప్యూటి కమిషనర్ పి.దశరథ్ అభినందించారు. నిందితులను మద్యం బాటిళ్లను షేర్‌లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించారు.

# నాడు ఇందిరమ్మ ధైర్యం- నేడు మోదీ భయం

ప్రధాని నరేంద్ర మోదీ తనను కలవడానికి "సార్, ప్లీజ్ నేను మిమ్మల్ని చూడొచ్చా?" అని బతిమాలినట్లుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడటంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "తేడా గమనించండి సార్ జీ!" అంటూ మోదీని ఉద్దేశించి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నాడు అమెరికా బెదిరింపులకు ఏమాత్రం భయపడని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎక్కడ? నేడు అమెరికా అధ్యక్షుడి ముందు చేతులు కట్టుకు నిల్చున్న నరేంద్ర మోదీ ఎక్కడ? అంటూ రాహుల్ ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆయన ఒక పాత వీడియోను షేర్ చేసి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

**ట్రంప్ ఏమన్నారంటే?**

అసలు ఈ వివాదానికి కారణం మంగళవారం ట్రంప్ చేసిన వ్యాఖ్యలే. హౌస్ జీఓపీ రిట్రీట్‌లో ట్రంప్ మాట్లాడుతూ, భారత్‌పై, మోదీపై సంచలన కామెంట్స్ చేశారు. "భారత్, రష్యా నుంచి ఆయిల్ కొంటోంది. అందుకే మేం వారిపై భారీగా పన్నులు వేశాం. ఆ పన్నుల వల్ల ప్రధాని మోదీ నాపై అంత సంతోషంగా లేరు" అని ట్రంప్ అన్నారు. అంతటితో ఆగకుండా, "మోదీ నన్ను చూడటానికి వచ్చారు. 'సార్, నేను మిమ్మల్ని కలవొచ్చా ప్లీజ్' అని అడిగారు. నేను సరే అన్నాను" అని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఒక దేశ ప్రధానిని ట్రంప్ ఇలా చులకన చేసి మాట్లాడటం ప్రతిపక్షాలకు ఆగ్రహం తెప్పించింది.

**ఇందిరమ్మకు, మోదీకి తేడా ఇదే**



రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ 1971 నాటి పరిస్థితులను గుర్తుచేశారు. గతంలో తాను మాట్లాడిన ఒక వీడియో క్లిప్‌ను ఆయన పోస్ట్ చేశారు. "1971 యుద్ధ సమయంలో అమెరికా మనల్ని తీవ్రంగా బెదిరించింది. ఏకంగా తన 7వ నౌకాదళాన్ని భారత్‌పైకి పంపింది. అయినా అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ అమెరికా ఒత్తిడికి తలొగ్గలేదు. కొంచెం కూడా భయపడలేదు. కానీ ఇప్పుడు పరిస్థితి ఏంటి? ట్రంప్ ఒక్క మాట అనగానే మోదీ వణికిపోయారు. లొంగిపోయారు. ఇందిరమ్మ ధైర్యానికి, ఇప్పటి మోదీ భయానికి ఉన్న తేడా ఇదే" అని రాహుల్ ఆ వీడియోలో పేర్కొన్నారు.

**కౌగిలింతల వల్ల ఏం వచ్చింది?**

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా ప్రధానిపై సెటైర్లు వేశారు. "గతంలో 'నమస్తే ట్రంప్' అన్నారు. అమెరికా వెళ్లి 'హౌడీ మోదీ' అన్నారు. 'డొనాల్డ్ భాయ్' అంటూ బలవంతపు కౌగిలింతలు ఇచ్చారు. ఇన్ని చేసినా చివరకు మిగిలిందేంటి? ఇప్పుడు ట్రంప్ మన ప్రధానిని 'సార్, ప్లీజ్' అని అడిగించుకునే స్థాయికి దిగజార్చారు" అని ఎద్దేవా చేశారు. సోషల్ మీడియాలో గొప్పలు చెప్పుకోవడం వల్ల దేశానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు.

**పన్నుల మోత, అపాచీ లేట్**

ట్రంప్ కేవలం మాటలతోనే కాదు, చేతల్లోనూ భారత్‌పై కఠినంగా ఉన్నారు. భారత్, రష్యా ఆయిల్ కొంటున్నందుకు గాను, అమెరికా ఏకంగా 50 శాతం పన్నులు విధించింది. ఇందులో 25 శాతం పన్నులు కేవలం చమురు కొనుగోళ్ల కోసమేనని ట్రంప్ స్పష్టం చేశారు. అలాగే అపాచీ హెలికాప్టర్ల అంశాన్ని కూడా ట్రంప్ ప్రస్తావించారు. "భారత్ 68 అపాచీ హెలికాప్టర్ల కోసం ఐదేళ్లుగా ఎదురుచూస్తోందని నాకు చెప్పారు. ఇప్పుడు మేం దాన్ని మారుస్తున్నాం" అని తెలిపారు. మొత్తానికి అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు భారతీయ రాజకీయాల్లో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ వార్‌ను రాజేశాయి. ప్రధాని గౌరవాన్ని ట్రంప్ తగ్గించారంటూ కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది.

# ఏనుగుల బీభత్సం- ఒక్క రాత్రిలో ఆరుగురు మృతి

ఝార్ఖండ్ పశ్చిమ సింగభూమ్ జిల్లాలో ఏనుగులు బీభత్సం సృష్టిస్తున్నాయి. రోజురోజుకు గ్రామాలపై తిరగబడుతున్న ఘటనలు ఎక్కువైపోతున్నాయి. గత ఆరు రోజుల్లోనే ఏకంగా 15 మందికి పైగా మరణించారు. తాజాగా జెటాయ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక్క రోజే ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. జనవరి 6న బబారియా గ్రామంలో ఏనుగు చేసిన దాడిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు. ఒక కుటుంబానికి చెందిన ఐదుగురు ఇంటి బయట నిద్రపోగా రాత్రి 10 గంటల సమయంలో ఒక ఏనుగు అకస్మాత్తుగా వారి దాడి చేసింది. ఈ దాడి నుంచి ఒక చిన్నారి బయటపడగా మిగిలిన నలుగురు మరణించారు. పక్కింటి వ్యక్తి కుడా ఏనుగు దాడిలో మరణించారు. హటగమారియా ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో ఒక గ్రామస్థుడు మరణించాడు. మరో ఇద్దరు గాయపడ్డారు.

ఏనుగుల దాడిపై సమాచారం అందుకున్న అటవీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మరణించిన కుటుంబాలకు సంతాపం తెలిపిన అధికారులు, పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఏనుగుల దాడిలో మరణించిన వారిని బబారియా గ్రామానికి చెందిన సంతాన్ మేరాల్, అతడి భార్య జోంకో కుయి, ఇద్దరు పిల్లలుగా గుర్తించారు. మరొక వ్యక్తిని మోగ్దా లగురిగా అధికారులు గుర్తించారు.

**అటవీ శాఖ బృందాలు పెట్రోలింగ్**

ఏనుగుల దాడి ఘటనపై జిల్లా అటవీ అధికారి ఆదిత్య నారాయణ్ స్పందించారు. ఆరుబయట నిద్రపోకూడదని అనేక సార్లు అవగాహన కల్పించినా, కొందరు అలాగే పడుకుంటున్నారని అన్నారు. అందువల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని చెప్పారు. ఏనుగులు సంచరించే ప్రాంతాల్లో అటవీ శాఖ బృందాలు పెట్రోలింగ్ చేస్తున్నాయని వివరించారు. డ్రోన్ల సహా ఇతర పద్ధతుల ద్వారా ఏనుగుల కదలికలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అయితే, ఏనుగులు



చాలా వేగంగా సంచరించే ప్రాంతాలను మారుస్తున్నాయని, వీటిని కనిపెట్టడమే ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. ఈ క్రమంలోనే ఏనుగులను నియంత్రించేందుకు బంగాల్ నుంచి ప్రత్యేక బృందాలను పిలిపించినట్లు వివరించారు. వీరితోపాటు వంతారా వైల్‌లైఫ్ కన్జర్వేషన్ సంస్థను సంప్రదించామని చెప్పారు.

**ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి**

అంతకుముందు సోమవారం రాత్రి కూడా గోలికెరా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏనుగులు దాడి చేశాయి. ఇందులో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించారు. సోవా గ్రామానికి చెందిన కుంద్రా బాదా కుటుంబం ఇంటి బయట నిద్రపోతుండగా ఏనుగు దాడి చేసింది. అప్రమత్తమైన కుటుంబసభ్యులు తప్పించుకునేందుకు ప్రయత్నించగా, కుంద్రా సహా కుమార్తె కోడ్మా, కుమారుడు సాము ముగ్గురు మరణించారు. కుంద్రా భార్య మాత్రం ప్రమాదం నుంచి బయటపడింది. మరో కుమార్తె జింగి తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఏనుగుల దాడి ఘటనపై సమాచారం అందుకున్న అటవీ అధికారుల ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల కుటుంబానికి రూ. 20,000 తక్షణ ఆర్థిక సాయం అందించారు. ఇంకా ప్రభుత్వం తరఫున మృతుల కుటుంబాలకు పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. అయితే, ఏనుగులు సంచరింపు ఎక్కువ కావడం వల్ల అడవి పరిసర గ్రామాల ప్రజలు భయాందోళనలో ఉన్నారు. తమ గ్రామాలకు ఏనుగుల తాకిడి ఎక్కువ కావడంతో తమకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## ఎం ఏ టి ఏ ఉచితంగా సాఫ్ట్‌వేర్ స్కిల్స్ శిక్షణ అందించడం గొప్ప విషయం




బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ లో మాటా వారు నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మాన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఎం ఏ టి ఏ) అధ్యక్షుడు దుగ్గడి కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి ఏ ఎస్ కే, ఎం ఏ టి ఏ సంస్థల కృషిని అభినందిస్తూ, ఉచితంగా సాఫ్ట్‌వేర్ స్కిల్స్ శిక్షణ అందించడం గొప్ప విషయం అన్నారు. ఎం ఏ టి ఏ ఆర్థిక సహకారం, టి ఏ ఎస్ కే శిక్షణ నైపుణ్యాలు కలవడం వల్ల ఈ విద్యార్థుల జీవితం ప్రొఫెషనల్ దిశగా మారుతుందని, ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగాలు పొందగల నైపుణ్యాలు అని అన్నారు. డా. విజయ్ భాస్కర్ బోల్గాం భారతదేశంలో ఎం ఏ టి ఏ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి చెప్పారు. ప్రతీ ఎన్ఆర్ఐ తమ స్వగ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ తదితర రంగాల్లో సహకరిస్తున్నారని, 600 గ్రామీణ విద్యార్థుల కోసం నిర్వహించిన కాన్వొకేషన్ కార్యక్రమంలో ఎం ఏ టి ఏ సంయుక్తంగా పాల్గొన్నాయి. విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మొత్తం తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ఇవ్వబడింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపయోగించిన పాఠ్య ప్రణాళిక మైక్రోసాఫ్ట్ ఆధారిత జావా బూట్‌క్యాంప్ గా ఉంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాన అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఎం ఏ టి ఏ) ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్ కలాల్ (న్యూజెర్సీ నుండి), ఎం ఏ టి ఏ, బి ఓ డి, ఇండియా కోఆర్డినేటర్ డా. విజయ్ భాస్కర్ బోల్గాం, ఎం ఏ టి ఏ బి ఓ డి లు మల్లిక్ రావు బొల్లా (ఫిలడెల్ఫియా నుండి), కార్యదర్శి జి.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## లోయర్ ధూళిపేట్‌లో

## 1.412 కేజీల గంజాయి పట్టి వేత

**ఆరుగురి పై కేసు నమోదు, ముగ్గురు అరెస్టు..**



లోయర్ ధూళిపేట్‌లో ఇమ్లీబాగ్ ప్రాంతంలో 14-10-492 హౌజ్ నెంబరు ఇంట్లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ ఏ టీమ్, ధూల్‌పేట్ సిబ్బంది కలిసి నిర్వహించిన తనిఖీల్లో 1.412 కేజీల గంజాయి పట్టుకున్నారు. ఈ కేసులో అర్తి బాయి, గౌతమ్ సింగ్, సబిత బాయిలను అరెస్టు చేశారు. సారిక, అవినాష్ సింగ్, కైలాస్ సింగ్ పరారారీలో ఉన్నట్లు ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి తెలిపారు. నిందితులను, గంజాయిని ధూల్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.

## కుక్కలు కరిచే మూడ్‌లో ఉన్నాయని ముందే ఎవరూ ఊహించలేరు

వీధి కుక్కల వివాదంపై చేపట్టిన విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కుక్కలు కరవబోతున్నాయా లేదా అనే విషయాన్నిఅవి దగ్గరకు వచ్చేంతవరకు ఎవరూ ఊహించలేరని పేర్కొంది. ఈ సమస్యకు చికిత్స కంటే నివారణే ముఖ్యమన్న అభిప్రాయం వ్యక్తం చేసింది. వీధి కుక్కలను తరలించే అంశంపై అత్యున్నత ధర్మాసనం సుమోటోగా విచారణ చేపట్టింది. అటు విద్యాసంస్థలు, ఆస్పత్రులు, రైల్వేస్టేషన్లలో కుక్కకాటు కేసులు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబర్ 7న కీలక ఆదేశాలు జారీచేసింది. బహిరంగ ప్రదేశాల నుంచి వీధి కుక్కలను షెల్టర్లకు తరలించి, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేయాలని ఆదేశించింది. ఏ కారణం చేతనైనా మళ్లీ వాటిని పట్టుకున్న ప్రదేశంలోనే వదిలేయొద్దని స్పష్టంచేసింది. ఈ ప్రాంగణాల్లో కుక్కలు లేవని నిర్ధరించుకునేందుకు క్రమంతప్పకుండా తనిఖీలు చేయాలని తన ఆదేశాల్లో పేర్కొంది. జాతీయ రహదారులపై తిరుగుతున్న పశువులను కూడా షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు సూచించింది.ల

## కాంగ్రెస్ తో బీజేపీ పొత్తు..

## 'మహా' నేతలపై సీఎం ఫడ్నవిస్ ఆగ్రహం

మహారాష్ట్రలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజకీయంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొన్నిచోట్ల ప్రతిపక్షాలైన బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం పొత్తు పెట్టుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహారాష్ట్రలోని అంబర్ నాథ్ మున్సిపాలిటీలో అధికారం కోసం బీజేపీ, కాంగ్రెస్ కలిసి పని చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక్కడ బీజేపీ, అటు కాంగ్రెస్ తోపాటు, ఎన్సీపీతో కలిసి అంబర్ నాథ్ వికాస్ అఘాడి పేరుతో ఒక కూటమిగా ఏర్పడ్డట్లు తెలుస్తోంది. దీని ద్వారా శివసేనకు చెక్ పెట్టేందుకు ఆయా పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. అలాగే అకోలా జిల్లాలోని అకోటా మున్సిపాలిటీ పరిధిలో బీజేపీ, ఎంఐఎం పొత్తు పెట్టుకున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. దీంతో ఇలా రెండు చోట్ల బీజేపీ.. అటు కాంగ్రెస్, ఇటు ఎంఐంతో పొత్తు పెట్టుకోవడంపై శివసేన వంటి పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. మున్సిపల్ సీట్లు దక్కించుకునేందుకు స్థానికంగా ప్రత్యర్థి పార్టీలతో బీజేపీ పొత్తు పెట్టుకోవడంపై మహాయుతి కూటమి నేత, రాష్ట్ర సీఎం ఫడ్నవిస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా, పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ఇలా పొత్తులు పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయంపై పూర్తి వివరాలు సేకరించేందుకు పార్టీ నేతలకు ఆదేశాలిచ్చామన్నారు. 60 సీట్లున్న అంబర్ నాథ్ లో బీజేపీ-కాంగ్రెస్-ఎన్సీపీ కూటమికివ 31 సీట్లు ఉండగా, అత్యధిక స్థానాలు (27) ఉన్న శివసేనకు అధికారం దూరమవుతుంది. దీంతో బీజేపీ తరఫున తేజశ్రీ కౌన్సిల్ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. ఈ పరిణామంపై ఉద్ధవ్ ఆధ్వర్యంలోని శివసేన ఆగ్రహం వ్యక్తం చేసింది. కూటమి పొత్తు ధర్మాన్ని బీజేపీ విస్మరించి, అనైతిక చర్యలకు పాల్పడుతోందని శివసేన విమర్శించింది. మరోవైపు ఈ ప్రచారాన్ని కాంగ్రెస్ నేతలు కొట్టిపారేశారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో అభివృద్ధి, రైతు సమస్యలపై కీలక సూచనలు చేసిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ: మేకార్తి దినపత్రిక

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 నియోజకవర్గాల అభివృద్ధి పనులపై రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన హన్మకొండ కలెక్టర్ కార్యా లయంలో బుధవారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు పాల్గొని పలు ప్రజా సమస్యలను ఇంచార్జ్ మంత్రికి వివరించారు.ఎమ్మెల్యే పల్లా గారు ప్రధానంగా ఈ అంశాలను ముందుకు తీసుకెళ్లారు:

**-యూరియా సరఫరా లోపం:**

యాప్‌లు, కార్డుల కారణంగా రైతులకు యూరియా అందడం లేదు. రైతాంగానికి మీరు ఇవ్వదల్చుకున్నది ఏమి ఇస్తారో ఒకేసారి ఇవ్వమని అడిగాను. రాని యూరియా కోసం తరువాత ప్రయత్నం చేస్తారు కానీ ఉన్నా యూరియా కోసం యాప్ లని,కార్డులని ఇవ్వటం లేదు. వెంటనే కార్డు లు కాకుండా షాపులో ఉన్న యూరియాను రైతాంగంకు ఇవ్వా లని కోరారు. మొత్తానికి రైతుకు అవసరమైన ఎరువులు ఒకేసారి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**-గత యాసంగి బోనస్ విడుదల చేయాలని విజ్ఞప్తి:**

రాష్ట్ర వ్యాప్తంగా సన్నవరి రైతులకు గత యాసంగికి సంబంధించిన బోనస్ ఇంకా ఇవ్వలేదు. రైతులపై భారం పడకుండా వెంటనే బోనస్ విడుదల చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**-ఇందిరమ్మ ఇళ్ల అర్హులకు ఇవ్వాలి:**

మా జనగామకు సంబందించిన ఇందిరమ్మ ఇండ్లలో ఎల్ఉ3 నుంచి ఎల్ఉ1కి మార్పు సమయంలో అర్హులైన కుటుంబాలు కష్టాలు పడుతు న్నాయి. కిరాయి ఇళ్లలో ఉన్నవారిని అర్హులు కాదని అధికారులు తిరస్కరించడం ఇబ్బంది పెడ్తున్నారని మంత్రి గారికి చెప్పడంతో వెంట నే పరిష్కారానికి హామీ ఇచ్చారు.

**-2 BHK ఇండ్ల కేటాయింపు:**

వరంగల్ జిల్లా లో 2 bhk లు చాలా ఉన్నాయి. జనగామలోనే 500కు పైగా ఇళ్లు ఉన్నాయని గుర్తుచేశారు. వరంగల్, జనగామ జిల్లాల్లో పూర్తయిన 2దీఎఖ ఇండ్లకు ఏమైనా మరమ్మతులు ఉంటే పూర్తి చేసి త్వరితగతిన కేటాయించాలని కోరారు.

**- గానుగుపహాడ్, చిటకోడూరు బ్రిడ్జిలు:**

గానుగుపహాడ్ బ్రిడ్జి పనుల కోసం 95 లక్షలు ఇచ్చినట్లయితే మిగిత పనులు చేస్తారని చెప్పడం జరిగింది. అదే విధంగా దింతో పాటు వర్షాల కారణంగా దెబ్బతిన్న చిటకోడూరు బ్రిడ్జిని వెంటనే మంజూరు చేయా లని మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లారు.

అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. జనగా మ సమస్యలతో పాటు మొత్తం రాష్ట్ర రైతాంగ సమస్యలను కూడా ఈ సమీక్షలో ప్రస్తావించాను. దేవాదుల ఆయ్యాకట్టు రక్షణ కోసం గోదావరి నీటిని వెంటనే పంపులు ప్రారంభించి అందుబాటులోకి తేవాలి. ముఖ్యంగా బోనస్, యూరియా విషయాల్లో ప్రభుత్వం తక్షణ నిర్ణయా లు తీసుకోవాలి. ఇప్పటికైనా రైతులకు చేయూత ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం బోనస్‌పై ప్రభుత్వం ఏ నిర్ణ యం తీసుకుంటుందో వేచి చూడా ల్సి ఉందని, రైతు ప్రయోజనాల కోసం నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అభివృద్ధి, రైతు సమస్యలపై కీలక సూచనలు చేసిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి

- జనగామ:

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 నియోజకవర్గాల అభివృద్ధి పనులపై రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన హన్మకొండ కలెక్టర్ కార్యా లయంలో బుధవారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు పాల్గొని పలు ప్రజా సమస్యలను ఇంచార్జ్ మంత్రికి వివరించారు.

ఎమ్మెల్యే పల్లా గారు ప్రధానంగా ఈ అంశాలను ముందుకు తీసుకెళ్లారు:

**- యూరియా సరఫరా లోపం:**

యాప్‌లు, కార్డుల కారణంగా రైతులకు యూరియా అందడం లేదు.రైతాంగానికి మీరు ఇవ్వదల్చుకున్నది ఏమి ఇస్తారో ఒకేసారి ఇవ్వమని అడిగాను. రాని యూరియా కోసం తరువాత ప్రయత్నం చేస్తారు కానీ ఉన్నా యూరియా కోసం యాప్ లని,కార్డులని ఇవ్వటం లేదు. వెంటనే కార్డు లు కాకుండా షాపులో ఉన్న యూరియాను రైతాంగంకు ఇవ్వా లని కోరారు. మొత్తానికి రైతుకు అవసరమైన ఎరువులు ఒకేసారి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

**- గత యాసంగి బోనస్ విడుదల చేయాలని విజ్ఞప్తి:**

రాష్ట్ర వ్యాప్తంగా సన్నవరి రైతులకు గత యాసంగికి సంబంధించిన బోనస్ ఇంకా ఇవ్వలేదు. రైతులపై భారం పడకుండా వెంటనే బోనస్ విడుదల చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

**-ఇందిరమ్మ ఇళ్ల అర్హులకు ఇవ్వాలి:**

మా జనగామకు సంబందించిన ఇందిరమ్మ ఇండ్లలో ఎల్ఉ3 నుంచి ఎల్ఉ1కి మార్పు సమయంలో అర్హులైన కుటుంబాలు కష్టాలు పడుతు న్నాయి. కిరాయి ఇళ్లలో ఉన్నవారిని అర్హులు కాదని అధికారులు తిరస్కరించడం ఇబ్బంది పెడ్తున్నారని మంత్రి గారికి చెప్పడంతో వెంట నే పరిష్కారానికి హామీ ఇచ్చారు.

**-2BHK ఇండ్ల కేటాయింపు:**

వరంగల్ జిల్లా లో 2 bhk లు చాలా ఉన్నాయి. జనగామలోనే 500కు పైగా ఇళ్లు ఉన్నాయని గుర్తుచేశారు. వరంగల్, జనగామ జిల్లాల్లో పూర్తయిన 2BHK ఇండ్లకు ఏమైనా మరమ్మతులు ఉంటే పూర్తి చేసి త్వరితగతిన కేటాయించాలని కోరారు.

**-గానుగుపహాడ్, చిటకోడూరు బ్రిడ్జిలు:**

గానుగుపహాడ్ బ్రిడ్జి పనుల కోసం 95 లక్షలు ఇచ్చినట్లయితే మిగిత పనులు చేస్తారని చెప్పడం జరిగింది. అదే విధంగా దింతో పాటు వర్షాల కారణంగా దెబ్బతిన్న చిటకోడూరు బ్రిడ్జిని వెంటనే మంజూరు చేయా లని మంత్రి ద్రుష్టికి తీసుకెళ్లారు.

అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. జనగా మ సమస్యలతో పాటు మొత్తం రాష్ట్ర రైతాంగ సమస్యలను కూడా ఈ సమీక్షలో ప్రస్తావించాను. దేవాదుల ఆయ్యాకట్టు రక్షణ కోసం గోదావరి నీటిని వెంటనే పంపులు ప్రారంభించి అందుబాటులోకి తేవాలి. ముఖ్యంగా బోనస్, యూరియా విషయాల్లో ప్రభుత్వం తక్షణ నిర్ణయా లు తీసుకోవాలి. ఇప్పటికైనా రైతులకు చేయూత ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం బోనస్‌పై ప్రభుత్వం ఏ నిర్ణ యం తీసుకుంటుందో వేచి చూడా ల్సి ఉందని, రైతు ప్రయోజనాల కోసం నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి సి యం ఆర్ ఎఫ్ చెక్కును అందించిన కాంగ్రెస్ పార్టీ.గౌరవ ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి.

మేకర్తి దినపత్రిక జనవరి 07 జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి.

దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి సహకారంతో వేములఘాట్ గ్రామానికి చెందిన గణపురం రాజయ్య గారికి 22500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి మరియు దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యము/కష్ట కాలంలో ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతుండటంశీ అభినందనీయమైనదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,అక్కం స్వామి గొడుగు నరసింహులు, భరత్ తేజ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## వీరన్నపేట ప్రాథమిక పాఠశాలలో నూతన ప్రజాప్రతినిధులకు సన్మానం

మేకార్తి దినపత్రిక జనవరి 7
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

వీరన్నపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కోమల్ల నారాయణరెడ్డి పాల్గొని, తమ తల్లిదండ్రులైన కోమల్ల శ్యామమ్మ, మల్లారెడ్డి జ్ఞాపకార్థం ప్రాథమిక పాఠశాల అవసరాల నిమిత్తం రూ.20,000/- విరాళాన్ని ప్రకటించారు. ఈ మొత్తంతో పాఠశాలకు ప్రింటర్ కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలికట్ట శైలజ శివశంకర్ గౌడ్ గారు, ఉపసర్పంచ్ బంగారుగళ్ల కిరణ్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగిటి శ్రీనివాస్ , ఉపాధ్యాయులు యాదగిరి ,సారహహ, ప్రభాకర్ రెడ్డి , చంద్రమౌళి మరియు జీవిత , తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లె లో విద్యుత్ సరఫరా మెరుగుగా ఉండాలని ప్రజా బాట

- ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా బాట : మార్కెట్ చైర్మన్

మేకార్తి దినపత్రిక జనవరి 8
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం విద్యుత్ అధికారులచే స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మరియు గ్రామ సర్పంచ్ గానిపాక వనిత మహేందర్ పాల్గొన్నారు.గ్రామంలో విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉన్న, గ్రామం లో పాత కరెంట్ పోల్లు తొలగించి, వాటి స్థానం లో కొత్త పోల్లు అవసరం ఉందా అని ప్రతి వార్డు లలో ఇంకా ఎక్కడైనా విద్యుత్ సరఫరా గురించి క్షత్రస్థాయిలో విద్యుత్ సమస్యల గురించి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించి అన్ని సమస్యలు తొందర్లో పూర్తి చేయాలని నాయకులు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఛీూణజూ-ాజు కనకయ్య,ఉప సర్పంచ్ అల్లం నరేందర్, వార్డు సభ్యులు చింత రాజు, గద్ద నవీన్, జిట్టా పద్మ శ్రీనివాస్,మేకల స్వర్ణ లత నటరాజ్,నాయకులు బాల్నే సుధాకర్,తాండ్ర ప్రవీణ్,పత్తి నరేందర్, మంద్ర కుమార్,రాజు, కారోబర్ పాషా,మరియు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

- సురక్షతమైన ప్రయాణానికి నిబంధనలు చాలా ముఖ్యం
- మద్యం సేవించి వాహనాలు నడపవద్దు
- డ్రైవింగ్ లైసెన్ లేకుండా వాహనాలు నడపవద్దు
- మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దు
- సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

మేకార్తి దినపత్రిక జనవరి 8
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

రోడ్డు సురక్ష అభియాన్ / రహదారి భద్రత అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా సిద్ధిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐలు విజయభాస్కర్, ఉమేష్, మరియు ట్రాఫిక్ సిబ్బందితో కలిసి కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిద్ధిపేట ట్రాఫిక్ పిఎస్ సిబ్బంది వినూత్న రీతిలో =ఖ-ువఃఃఎ ఈవెంట్స్ వారితో కలిసి హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకి మరియు సీట్ బెల్ట్ ధరించిన ఫోర్ వీలర్ వాహనదారులకి గులాబీ పువ్వు ను అందిస్తూ వారిని అభినందించడం జరిగింది . అలాగే వాహనదారులకు ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ హెల్మెట్ ధరించవలెను సీట్ బెల్ట్ ధరించవలెను మద్యం తాగి వాహనాలు నడపడం చట్ట ప్రకారం నేరమని అవగాహన కల్పించడం జరిగింది. ప్రతి



ఒక్కరూ రోడ్డు నిబంధనలో ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షతంగా వాహనాలు నడిపి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు విజయ భాస్కర్, గోపాల్ రెడ్డి, ఉమేష్, మల్లేశం, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రెడ్డి మోహన్, కానిస్టేబుల్ శ్రీనివాస్ అఖిల్ మరియు ఆర్కే టెడ్డి ఈవెంట్స్ ఆర్గనైజర్ పరుశురాములు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నాగపురి ప్రాథమిక పాఠశాలలో రూం టు రీడ్ లైబ్రరీ రూమ్ ప్రారంభోత్సవం

- పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ

మేకార్తి దినపత్రిక జనవరి 8
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మండలం నాగపురి ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ వారి పాఠశాల లైబ్రరీ రూమ్ ను చేర్యాల మండల విద్యాధికారి నరేందర్ మరియు గ్రామ సర్పంచ్ సంతోషి కరుణాకర్ ప్రారంభించారు.. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నరేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచుటకు ఈ లైబ్రరీ రూమ్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ పుస్తకాలలో చిన్నచిన్న కథలు మరియు ఆకట్టుకునే బొమ్మలు ఉండడం ద్వారా విద్యార్థులు ఈ



పుస్తకాలను ప్రతిరోజు చదువుతూ వారు క్రమంగా వారి యొక్క పఠనా సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చునని దానికి ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా పిల్లలతో ఈ లైబ్రరీ పుస్తకాలను చదివించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ సంతోషి కరుణాకర్ మాట్లాడుతూ నాగపురి ప్రాథమిక పాఠశాలకు రూమ్ టు రీడ్ లైబ్రరీ ఏర్పాటు కావడం చాలా సంతోషమని అన్నారు. ఈ అవకాశాన్ని పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తదనంతరం గ్రామ నాయకులు ప్రజ్ఞాపురం నర్సింలు సహకారంతో రూపొందించిన పాఠశాల విద్యార్థుల ఫోటోలతో కూడిన 2026 సంవత్సరపు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రెడ్డి మరియు ఉపాధ్యాయులు భవాని, బాల్ రెడ్డి సంపత్ లు మరియు గ్రామ ఉపసర్పంచ్ ఆవుల సందీప్ నల్ల పోచమ్మ కమిటీ చైర్మన్ మహేష్ ,తాజా మాజీ ఎంపీపీ కరుణాకర్ , వార్డు సభ్యులు కరుణాకర్,శ్రీకాంత్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజమణి , నాగపురి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐలయ్య మరియు గ్రామ కార్యదర్శి రాజు,రూమ్ టు రీడ్ సభ్యురాలు ఉదయశ్రీ, ఇతర గ్రామ నాయకులు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా 12 మంది గాయాలు



మేకార్తి దినపత్రిక జనవరి 8 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ శివారువద్దకుక్కను తప్పించబోయి ఆటో చెట్టుకు ఢీకొని పలువురు గాయాలు కామారెడ్డికి చెందిన యువకులు గాయపడ్డారు వీరు గంభీరావుపేటకు ముస్లిం వివాహానికి క్యాటరింగ్ చేయడానికి వస్తుండగా ఈ సంఘటన జరిగింది ఈ సంఘటనలో 12 మంది కి గాయాలయ్యాయిస్థానికులు గమనించి క్షత్రగాత్రులను గంభీరావుపేట గవర్నమెంట్ కు తరలించారు అక్కడ హాస్పిటల్లో చికిత్స చేసి వారిని కామరెడ్డికి ఏరియా హాస్పిటల్ కి పంపించారు సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్. కానిస్టేబుల్ సాయి కృష్ణ మోహన్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# అక్రమంగా నిర్బంధించిన వెనిజులా అధ్యక్షుడు మధురోను వెంటనే విడుదల చేయాలి

**- అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యుద్ధ ఉన్మా దాన్ని ఖండించండి**
**- సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి**

**మేకార్తి దినపత్రిక జనవరి 8.**
అంతర్జాతీయ భద్రతా నిబంధనలను తుంగలో తొక్కి అక్రమంగా వెనిజులా పై యుద్ధం చేసి ఆ దేశ అధ్యక్షుడు అయిన మధురోను అతని భార్యను అక్రమంగా అరెస్టు చేసి దేశ అధ్యక్షుడు కి చేతులకు బేడీలు వేసి అమెరికాలో నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అని దీన్ని దేశంలోని అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండించాలని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ అమెరికాలో డ్రగ్స్ పోటెత్తడానికి వెనిజులా అధ్యక్షుడు కారణం అని చెప్పి అమెరికా అధ్యక్షుడుడోనాల్డ్ ట్రంప్ వెనిజులా దేశం పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షన్ని అక్రమంగా నిర్బంధించడం సరైనది కాదన్నారు. ప్రతి దేశానికి సరిహద్దు ఉంటుందని అక్కడ భద్రతా సిబ్బంది ఉంటారని ఆ భద్రతా సిబ్బంది దాటి అమెరికాలోకి ఏ విధంగా డ్రగ్స్ వస్తుందని అమెరికాకు తెలియదని ప్రశ్నించారు. డ్రగ్స్ కారణం చూపి ఆ దేశంలో ఉన్నటువంటి అపారమైన చమురురునిక్షపాలను ఆక్రమించుకోవడానికి ఆ దేశం పై పెత్తనం చేయడానికి ట్రంప్ యుధోన్మాదంతో అహంకారంతో దాడి చేసి వెనిజులాను అస్థిరపరచాలని దుర్మార్గమైన చర్యకు ట్రంపు వడిగట్టారని అన్నారు. పెట్టుబడి దారిదేశమైన అమెరికాకు



ప్రత్యామ్నాయంగా వెనిజులాలో ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతూ ఆ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకపోవడానికి ప్రయత్నిస్తున్న మధు కోడను అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. అంతర్జాతీయంగా ఇలాంటి యుద్ధ ఉన్మాది అయినా ట్రంప్ యుద్ధ ఉన్మాదాన్నిఎండగట్టాలని అన్నారు . 2012 సంవత్సరం నుంచి అమెరికాలో ఆర్థిక సంక్షభం పెరుగుతుందని నిరుద్యోగం పేదరికం అమెరికాలో పెరుగుతుందని దీని నుండి బయటపడడానికి ఇతర దేశాల మీద దాడులు చేయడం యుద్ధాలను ప్రోత్సహించడం అమెరికా చెప్పితే విననిదేశాలను అస్థిరపరచడం జరుగుతుందన్నారు ప్రపంచ పరిణామం మానవ చరిత్రను చూస్తే పెట్టుబడిదారు దేశాలు అంతరించి తప్పకుండా ప్రత్యన్మాయ ప్రభుత్వాలు కమ్యూనిస్టు దేశాలుగా ఏర్పడినయని అమెరికాలో కూడా భవిష్యత్తులో అదే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు ఇప్పటికైనా అమెరికా అధ్యక్షుడు ట్రంపు వెనుజుల అధ్యక్షన్ని వెంటనే నిర్బంధ నుండి విడుదల చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు

# జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చిత్రపటానికి కి పాలాభిషేకం

మేకార్తి దినపత్రిక జనవరి 8 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలుపుతూ



ఆయన చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేపించినందుకు సంతోషం వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా బి ఆర్ఎస్ నాయకులు చేర్యాల పట్టణం లో పెద్ద చెరువును సందర్శించారు చెరువు కట్ట పై అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ అమృత్ పథకంలో భాగంగా చెరువు కట్ట స్థిరీకరణ చెరువు చుట్టూ రేలింగ్, లైటింగ్, వాకింగ్ ట్రాక్, చైన్ మెష్ ఫెన్సింగ్ మరియు సుందరీ కరణ పనులు త్వరలోనే పనులు పూర్తి అయి త్వరలోనే పూర్తిస్థాయిలో పట్టణ ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. చేర్యాల పట్టణాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అభివృద్ధి చేస్తుంటే ఇక్కడ ఉండే స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ వల్లే ఈ పనులు వచ్చాయని ప్రజలను మోసం చేసే తీరుగా వ్యవహరిస్తున్నారన్నారు అలాగే ఏ స్కీం ఎక్కడుందో ఎలా అమలు అవుతుందో ఇక్కడున్న కాంగ్రెస్ నాయకులకు తెలియకపోగా మా వల్లే అభివృద్ధి జరుగుతుందని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా ఇలాంటి అసత్య ప్రచారాలను ప్రక్కన పెట్టి పట్టణంలో జరగబోవు అభివృద్ధి కి తోడ్పడాలని చెప్పుకొచ్చారు. లేకుంటే రానున్న మున్సిపల్ ఎలక్షన్లలో ప్రజలే మీకు తగిన గుణపాఠం చెప్తారన్నారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు చేర్యాల పట్టణ అధ్యక్షులు ముస్త్రాల నాగేశ్వరావు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, మేడిశెట్టి శ్రీధర్, నిమ్మ రాజి వ్ రెడ్డి, మంగోలు చంటి, శివ గారి అంజయ్య,యాట యాదగిరి,మంచాల కొండయ్య ఇన్నారెడ్డి,తిరుపతి, యాట బిక్షపతి పచ్చిమడ్ల బాచి, అమర్ తదితర టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డి కొండగట్టులో ప్రత్యేక పూజలు

**మేకార్తి దినపత్రిక జనవరి 8.**
జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు అంజన్న ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయం అర్చకులు, అధికారులు స్వామి వారి



తీర్థ, ప్రసాదాలు అందజేసి, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యంపేట కొండగట్టు సర్పంచ్ దారం. ఆదిరెడ్డి, మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# డివిజన్ మార్పుతో భగత్ నగర్‌కు నూతన గుర్తింపు

**నూతన సూచిక బోర్డులు ఏర్పాటు చేసిన బీజేపీ నేత, మాజీ మేయర్ వై. సునీల్ రావు**

**మేకార్తి దినపత్రిక జనవరి 8.**
కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో డివిజన్ల పునర్విభజన నేపథ్యంలో భగత్ నగర్‌కు నూతన గుర్తింపు లభించింది. ఇప్పటివరకు 33వ డివిజన్‌గా ఉన్న భగత్ నగర్, తాజాగా 42వ డివిజన్‌గా మారింది. ఈ మార్పును




ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా బీజేపీ నేత, మాజీ మేయర్ వై. సునీల్ రావు తన సొంత ఖర్చులతో నూతన సూచిక, గుర్తింపు బోర్డులను ఏర్పాటు చేశారు.డివిజన్ సంఖ్యల మార్పుతో ప్రజలకు ఎలాంటి అయోమయం తలెత్తకుండా, ప్రాంతాన్ని సులభంగా గుర్తించే విధంగా ఈ బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగరాభివృద్ధి, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.భగత్ నగర్‌కు ప్రత్యేక గుర్తింపును కల్పించేలా ఏర్పాటు చేసిన ఈ బోర్డులు భవిష్యత్‌లో పరిపాలనా అవసరాలకు కూడా ఎంతో ఉపయోగపడనున్నాయని వారు అభిప్రాయపడ్డారు. వై. సునీల్ రావు చొరవతో చేపట్టిన ఈ కార్యక్రమానికి భగత్ నగర్ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# మాదిగల ఐక్యవేదికమండల కన్వీనర్ గా గ్యార దేవరాజ్

మేకార్తి దినపత్రిక జనవరి 8 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది మాదిగల ఐక్యవేదిక మండల కన్వీనర్ గా గ్యార దేవరాజు కో కన్వీనర్ గా మిద్దె సత్యనారాయణ కో కన్వీనర్ గా ఎర్రోళ్ల భీమ్ రావ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇరిగి బాను అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల శంకర్ ఈ కమిటీని ఉద్దేశించి ఇరిగి భాను మాట్లాడుతూ మండలంలోని మాదిగల సమస్యలపై నిరంతరం ఈ కమిటీ పని చేయాలని ఆయన కోరారు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్ నాయకులు బండమీది దేవయ్య గొల్లపల్లి స్వామి ఇరిగి నాగరాజు పాల్గొన్నారు

# పొగ మంచుతో పొంచి ఉన్న ప్రమాదం..



**మేకార్తి దినపత్రిక జనవరి 8.**
కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలో గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గడంతో పాటు వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఉదయం 9 గంటలు దాటినా దట్టమైన పొగ మంచు కురుస్తుండటంతో రహదారులపై దృశ్యమానత తగ్గింది. దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా లైట్లు వేసుకుని ప్రయాణం చేస్తున్నారు. పొగ మంచులో నెమ్మదిగా ప్రయాణిస్తున్న దుబ్బాకఉబీబీపేట్ ఆర్టీసీ బస్సు పరిస్థితిని ప్రతిబింబిస్తోంది. ప్రయాణికులు, వాహనదారులు మరింత జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

# నందిగామ లో నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో ఘనంగా మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ కుమారస్వామి ప్రారంభించారు

**మేకార్తి దినపత్రిక జనవరి 8.**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ లో గల నారాయణ ఈ - టెక్నో స్కూల్ లో మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ కుమారస్వామి ప్రారంభించారు ఈ మాస్టర్ చెఫ్ కార్యక్రమం లో చిన్నారి విధ్యార్థి ని లు తాము ఇంటి వద్ద నుండి తయారు చేసి తీసుకుని వచ్చిన రక రకాల వంటకాలను ప్రదర్శించి వాటి గురించి తెలియజేశారు ఈ కార్యక్రమం లో క్లస్టర్ ప్రిన్సిపాల్ శివ రామకృష్ణ ప్రిన్సిపాల్ కుమారస్వామి ఏ.ఓ.మహేష్ కో ఆర్డినేటర్ రోజ



వైస్ ప్రిన్సిపాల్ సాయిశ్రీ చిన్నారి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# జనగామలో జరిగిన సభలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమర్శల స్థాయిని దాటి, సంస్కారహీనమైన పదజాలంతో వ్యక్తిగత దూషణలుగా మారడం తీవ్రంగా ఖండిస్తున్నాను.

మేకార్తి దినపత్రిక జనవరి 8
రాహుల్ గాంధీ ని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని లక్ష్యంగా చేసుకుని మాట్లాడిన తీరుతో కేటీఆర్ తన రాజకీయ స్థాయిని తానే దిగజార్చుకున్నాడు. అధికారాన్ని కోల్పోయిన అసహనం, మానసిక సమతుల్యత కోల్పోయిన ఆవేశమే అతని ప్రసంగానికి కారణమని జనగామ ప్రజలు స్పష్టంగా గమనించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలన అంటే ఏమిటో, బాధ్యతాయుతమైన పాలన ఎలా ఉండాలో సీఎం రేవంత్ రెడ్డి చేతల్లో చూపిస్తుంటే, దాన్ని చూసి ఓర్వలేక ఇంకా అధికారంలోనే ఉన్నామన్న భ్రమలో మాట్లాడటం కేటీఆర్ అవివేకానికి నిదర్శనం. ఒక విషయం కేటీఆర్ గుర్తుంచుకోవాలిసోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వకపోతే, ఈ రోజు నువ్వు మాట్లాడే వేదికే ఉండేది కాదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ నాయకత్వంపై మీకు కృతజ్ఞత ఉండాలి , కక్ష కాదు.

కళ్లబొల్లి వాగ్దానాలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చి, భూ కబ్జాలు, అవినీతి, అక్రమ సంపాదనలతో రాష్ట్రాన్ని దోచుకున్న మీరుప్రజల సంక్షమాన్ని కేంద్రంగా చేసుకుని పనిచేస్తున్న రేవంత్ రెడ్డి ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు. ప్రతి గ్రామానికి డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన ఘనత మీదే. జనగామ గురించి మాట్లాడే ముందు, మీరు నిర్మించినమని చెప్పిన డబుల్ బెడ్రూం ఇళ్లు జనగామ పట్టణంలో ఎక్కడున్నాయో చూపించే ధైర్యం ఉందా కేటీఆర్.....?

పది సంవత్సరాల అరాచక పాలన, అవినీతి పాలనకు ప్రజలు ఇప్పటికే తీర్పు ఇచ్చారు. రెండు సంవత్సరాల క్రితమే తెలంగాణ ప్రజలు మిమ్మల్ని కర్రు కాల్చి ఇంటికి పంపారు. ఆ పరాజయాన్ని జీర్ణించుకోలేక అబద్ధపు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు. మీ కుటుంబ సభ్యుల అవినీతి అక్రమాలు, ధనదోపిడీలుమీ ఇంటి ఆడబిడ్డే ప్రజల ముందుంచుతున్న పరిస్థితి మీకు సిగ్గుగా అనిపించడం లేదా....?

కాళేశ్వరం వంటి మహా స్కాంలతో లక్షల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన చరిత్ర మీది. భూ కబ్జాలు, దోపిడీలతో సంపాదించిన డబ్బును భే షరతుగా తెలంగాణ ప్రజలకు తిరిగి అప్పగించి, ప్రజల ముందు క్షమాపణ చెప్పి రాజకీయ సన్యాసం తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి నీకు లేదు.

ఉద్యమం మొదలైన రోజుల్లో నువ్వు ఏడున్నావ్ కేటీఆర్...? అమెరికాలో సుఖాలు అనుభవిస్తూ ఉండి, సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తామని హామీ ఇచ్చిన తర్వాత వచ్చి అసలైన ఉద్యమకారులకు ద్రోహం చేసి ఉద్యమ ద్రోహులకు మంత్రి పదవులను కట్టబెట్టిన ఘనత నీది నీ భావ హరీష్ రావు ది, మీ పార్టీ ది. ఉద్యమ ద్రోహులకు మంత్రి పదవులు ఇచ్చిన చరిత్రను తెలంగాణ ఎప్పటికీ మర్చిపోదు.

కబర్దార్ కేటీఆర్‌మాట్లాడేటప్పుడు చరిత్ర తెలుసుకుని మాట్లాడు. ప్రజల తీర్పును గౌరవించు. అసహనంతో, అహంకారంతో మాట్లాడితే ప్రజలు మౌనంగా ఉండరు. తెలంగాణ ప్రజలు మరోసారి మీకు తగిన సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

# ముందు భార్య.. తర్వాత భర్త సూసైడ్


**మేకార్తి దినపత్రిక జనవరి 8.**
సంగారెడ్డి జిల్లాలో దంపతులు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ాూలోని కర్నూల్ జిల్లా మద్దికేర మం.నికి చెందిన లాల్ శేఖర్ (32), అనూష(25) రెండేళ్ల క్రితం బతుకుదెరువు కోసం వచ్చి అమీన్పూర్ పరిధిలో ఐలాపూర్ చిన్నతండాలో ఉంటున్నారు. కొంతకాలంగా ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి.



పుట్టింటికి వెళ్లిన భార్య అక్కడ సూసైడ్ చేసుకోగా విషయం తెలిసి భర్త తన ఇంట్లో ఉరేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 12న ఐటీఐలో అప్రెంటిస్ మేళా

**మేకార్తి దినపత్రిక జనవరి 8.**
హత్నూర ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 12న ఉదయం 10 గంటలకు అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాఘవేంద్ర మంగళవారం తెలిపారు. అభ్యర్థులు www.aprenticeshipindia.gov.in 35 సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలని చెప్పారు. ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 98495 46979 నంబర్కు ఫోన్ చేయాలని సూచించారు.



# బోర్ ప్రారంభించిన బీజేపీ నాయకులు

**మేకార్తి దినపత్రిక జనవరి 8.**



కొత్తపల్లి మండలంలోని ఎలగందల్ గ్రామంలోనీ బస్టాండ్ కమాన్ యాదవ వాడ లో మంచినీటి కి ఇబ్బంది పడుతున్న సమస్యను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి తెలుపగానే వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయడం జరిగింది. బోర్ కి మంగళ వారం మోటార్ బిగించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్, ఎలగందుల మాజీ ఉపసర్పంచ్ బోనాల నరేష్, బోనాల అంజయ్య, జంగిలి రాజు, గడ్డి శేఖర్, జంగిలి రవి, గుండా సిద్దు, మిట్ట వంశి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మల్కాపూర్ పెద్ద చెరువు గేట్లు లేపడం జరిగింది

**మేకార్తి దినపత్రిక జనవరి 8.**

సంపత్ రిపోర్టర్.కొండాపూర్ మండల్ మల్కాపూర్ గ్రామం లోని పెద్ద చెరువు గేట్లు లేపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# రాష్ట్రవ్యాప్తంగా 'ఐ కేర్ క్లినిక్స్ డే కేర్ క్యాన్సర్ సెంటర్ల తరహాలోనే ఏర్పాటు. సరోజినీ దేవి ఐ హాస్పిటల్ హబ్‌గా సేవలు - శాసనమండలిలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి

మేకార్తి దినపత్రిక జనవరి 8.
రాష్ట్ర ప్రజలకు కంటి వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా 'ఐ కేర్ క్లినిక్స్' (జుఎవ ఝుతీవ జశ్రీఱఅఱఎం) ఏర్పాటు చేయబోతున్నామని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు. శాసనమండలిలో శు క్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా డే కేర్ కేన్సర్ సెంటర్లు ప్రారంభించామని, కేన్సర్ స్క్రీనింగ్, డయాగ్నసిస్, కీమోథెరపీ వంటి సేవలు ఈ క్లినిక్‌లలో అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు.

**'ఐ కేర్ క్లినిక్స్' - నూతన విధానం:**
ప్రస్తుత జీవనశైలి, స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో కంటి సమస్యలు అధికమవుతున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని కంటి వెలుగు తరహాలో తాత్కాలిక శిబిరాలకు పరిమితం కాకుండా, శాశ్వత ప్రాతిపదికన వైద్యం అందించేలా 'ఐ కేర్ క్లినిక్స్'ను ఏర్పాటు చేస్తున్నాం.
ఈ క్లినిక్‌ల నిర్వహణలో సరోజినీ దేవి కంటి ఆసుపత్రి 'హబ్'గా వ్యవహరిస్తుంది. హబ్ మరియు క్లినిక్‌ల మధ్య సమన్వయం కోసం, స్క్రీనింగ్, సర్జరీలను పర్యవేక్షించడానికి ఒక ఆప్తాల్మాలజీ నిపుణుడిని 'నోడల్ ఆఫీసర్'గా నియమించడం జరిగింది. రాష్ట్రంలో కంటి వ్యాధుల తీవ్రతను అధ్యయనం చేయడానికి, సరైన చికిత్సా విధానాలను సిఫార్సు చేయడానికి ఇప్పటికే ఉన్నత స్థాయి సాంకేతిక నిపుణుల కమిటీని ఏర్పాటు చేశాం.

**పటిష్టమైన వ్యవస్థాగత సేవలు:**
దశాబ్దాల క్రితమే రాష్ట్రంలో కంటి వైద్యానికి సంబంధించిన సేవలు



అందుబాటులోకి నాటి ప్రభుత్వాలు తీసుకొచ్చాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. 1951లో ఏర్పాటైన సరోజినీ దేవి కంటి ఆసుపత్రి ఏడు దశాబ్దాలుగా సేవలు అందిస్తోందన్నారు. ప్రస్తుతం 35 ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు 64 ఏరియా ఆసుపత్రుల్లో కంటి వైద్య విభాగాలున్నాయి. ప్రతి జనరల్ ఆసుపత్రిలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్లు అందుబాటులో ఉండగా.. ఏరియా ఆసుపత్రుల్లో స్పెషలిస్ట్ డాక్టర్లు ఉన్నారు. అన్ని చోట్ల కంటి శస్త్రచికిత్సల కోసం ఆపరేషన్ థియేటర్లు సిద్ధంగా ఉన్నాయి.

**జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం:**
1976 నుంచి అమలవుతున్న జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు కంటి వైద్య సేవలు అందిస్తున్నాం. గత రెండేళ్లలో (2024 మరియు 2025లో కలిపి) రికార్డు స్థాయిలో 6,12,973 మందికి క్యాటరాక్ట్ (శుక్లాల) ఆపరేషన్లు విజయవంతంగా చేయించాం. పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి.. గత రెండేళ్లలో 33,65,832 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించి, అవసరమైన 76,176 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశాం. కేవలం పరీక్షలే కాకుండా, కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరికీ అవసరమైన శస్త్రచికిత్సలు కూడా అందించి సంపూర్ణ వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకుంటే ఉద్యమం తప్పదు

**- వేతనాలు అందక పస్తులు ఉంటున్న ఉద్యోగుల కుటుంబాలు**
**- ఉద్యోగులపై కనికరం చూపుని ప్రభుత్వం**
**- మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి డిమాండ్**
**- జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు**

మేకార్తి దినపత్రిక జనవరి 8.
ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం పరిధిలో పని చేస్తున్న అర్బన్ హెల్త్, ఏఎన్ఎం,



స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీ, ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు ఉద్యోగులందరికీ పెండింగ్లో ఉన్న వేతనం పి.ఆర్.సి. ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని, ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు 2018లో 510 జీ.వో.లో నష్టపోయిన 4000 కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని నష్టపోయిన ఉద్యోగుల వారి ఎన్ హెచ్ ఎం. ఉద్యోగులు అర్బన్ హెల్త్ సెంటర్ లోపనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ మేనేజర్, అకౌంటెంట్, ఎం.ఎన్.ఓ, వాచ్ మెన్, స్వీపర్, బ్లాక్ లెవెల్ అకౌంటెంట్స్, బస్తీ దావఖన సపోర్టింగ్ స్టాఫ్, ఎస్.ఎన్.సి.యు. డాటా ఎంట్రీ ఆపరేటర్, డిస్ట్రిక్ ఎర్లీ ఎంట్రవెన్షన్ సెంటర్ లో డెంటల్ టెక్నీషియన్ సోషల్ వర్కర్, ఆర్.కే.ఎస్.కే. మరియు న్యూట్రిషన్ కౌన్సిలర్, ఎన్.సి.డి. కౌన్సిలర్, ఓ.టి. టెక్నీషియన్/ ఓ.టి అసిస్టెంట్, ఎస్.ఎన్.సి యు సపోర్టింగ్ స్టాప్, బ్లడ్ బ్యాంక్ లో డి.ఈ.ఓ, డ్రైవర్స్ టీ. - హబ్ డాటా ఎంట్రీ ఆపరేటర్, ల్యాబ్ అటెండర్, పి.హెచ్.సి. డాటా ఎంట్రీ ఆపరేటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంటిజెంటీ వర్కర్స్, ఎన్.ఆర్.సి. సపోర్టింగ్ స్టాఫ్ , ఆయుష్ ఎస్.ఎన్.ఓ / ఎం.ఎన్.ఓ. , ఎం.సి. హెచ్. స్టాప్, ఫిజియోథెరపిస్ట్, ఎస్. టి. ఎల్.ఎ స్.టీ.బీ. ఆల్ క్యాడర్స్, లేప్రోసి ఆల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్స్, అండ్ వీరందరికీ తక్కువ వేతనం వస్తున్నాయి వీరందరూ కూడా 510 జీవోలో మిస్ అయినవాళ్లు ఉ ద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం అమలు చేయాలి, మహిళా ఉద్యోగులకు 180 రోజులు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలి, ప్రతినెల 1వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలి ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్.హెచ్.ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ కూడా ప్రక్షళన చేసి రెగ్యులరైజ్ చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పర్మనెంట్ చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరించారు

# సంక్రాంతి పండగకు ఊరెళ్తున్నారా.. జరభద్రం. సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ.

- సంక్రాంతి పండగ.సందర్భంగాలి ఊర్లకు వెళ్ళేవారు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వండి..
- రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ.., పరిమిత వేగంలో ప్రయాణించి, సురక్షత ప్రయాణం లిచేయండి.
- పండగ సమయంలో దొంగతనాలు, ఆస్తి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి..
: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.

మేకార్తి దినపత్రిక జనవరి 8.



సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: సంక్రాంతి పండగ సెలవుల దృష్ట్యా స్కూల్స్, కళాశాలలకు సెలవులు వస్తుండటంతో చాలా వరకు సొంత గ్రామాలకు కానీ, ఇతరప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారాని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

**జిల్లా ప్రజలకు పోలీసు వారి సూచనలు:**
- ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షమం.
- ఊర్లకు వెళ్తున్నప్పుడు పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి.
- విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.
- ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.
- ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి.
- ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ_మెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.

# కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయండి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కోరిన అఖిలపక్ష బృందం నాయకులు.**

మేకార్తి దినపత్రిక జనవరి 8.
పరిపాలన సౌలభ్యం, ప్రజల సౌకర్యార్థం కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పాత అమీన్పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామాల అఖిలపక్ష బృంద సభ్యులు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమీన్పూర్ పేరుతో కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ, సుల్తాన్పూర్, జానకంపేట, దాయర, ఐలాపూర్, ఐలాపూర్ తాండ, వడకపల్లి గ్రామాలతో కలిసి మండలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనం చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమీన్పూర్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసి లో విలీనం చేయడంతో పాటు బీరంగూడ, అమీన్పూర్ కేంద్రాలుగా రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విభజనలో అమీన్పూర్ మండలానికి తీవ్ర అన్యాయం జరిగిందని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. 8 గ్రామాల పరిధిలో 60 వేలకు పైగా జనాభాతో పాటు సుల్తాన్పూర్ ఇండస్ట్రియల్ పార్క్ తో పాటు 40 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని వారు తెలిపారు. పరిపాలన సౌలభ్యం, అభివృద్ధి వికేంద్రీకరణ కోసం



కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందించాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి నూతన డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, మాజీ సర్పంచులు కృష్ణ , శ్రీకాంత్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**- ఆర్టీవో లక్ష్మణ్**

మేకార్తి దినపత్రిక డిసెంబర్08 సిద్దిపేట మండల రిపోర్టర్ పోతుల రంజిత్ కుమార్



సిద్దిపేట లో ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఆర్టీవో లక్ష్మణ్ అన్నారు. గురువారం స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో సేవ భావ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోజు రోజుకు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు ప్రతి ఒక్కరు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు ఒకరి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శ్రీకాంత్, నరేష్, మల్లేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించాలని సర్పంచ్ మల్లు గారి పద్మ కు వినతిపత్రం

మేకార్తి దినపత్రిక జనవరి 8 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండల కేంద్రంలో టి యు డబ్ల్యూ జె(ఐజేయు)ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో గురువారం రోజున మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్లు గారి పద్మకు వినతిపత్రం సమర్పించడం జరిగింది సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ పాలకవర్గం తీర్మానం చేసి ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయిస్తానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాప గారి యాదగిరి ఎర్ర శ్రీనివాస్ అరిగి రమేష్ బొంగు మల్లేశం గుడి కాడి శ్రీకాంత్ పల్లె శ్రీనివాస్ సిరిపురం ఆంజనేయులు చేపూరి సంతోష్ చారి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చేర్యాల ప్రాంతంలో పేద ప్రజలకు వైద్యం చేయనివ్వరా!

**- పార్టీ ఫండ్ పేరుతో సిపిఎం నాయకులు బెదిరింపులు.**
**- అక్షర హాస్పిటల్ ఎండి డాక్టర్ సంతోష్ కుమార్.**

మేకార్తి దినపత్రిక జనవరి 8
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



చేర్యాల ప్రాంతంలో గత ఆరు సంవత్సరాలుగా అక్షర హాస్పిటల్ నెలకొల్పి పేద ప్రజలకు సేవ చేస్తూ నిరంతరం వైద్య వృత్తికి అంకితమైన తనపై స్థానిక సిపిఎం నాయకులు ఆముదాల మల్లారెడ్డి పార్టీ ఫండ్ పేరుతో డబ్బులు ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం పై గత కొన్ని రోజుల క్రితం స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా సిపిఎం నాయకులు తనపై బెదిరింపు కేసులు పెట్టారని ఈ విషయంపై స్థానిక సిపి దృష్టికి తీసుకెళ్లగా విచారణ చేపట్టి అందులో తనపై ఎలాంటి నేరం రుజువు కాకపోవడంతో సిపిఎం నాయకులు ఎలాగైనా తనపై కక్ష సాధింపు చర్యలు సాధించాలనే క్రమంలో కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామంలో వైద్యశాఖ నుండి ఏలాంటి అనుమతులు లేకుండా వర్ణిక క్లినిక్ పేరిట క్లినిక్ నిర్వహిస్తున్న ఆర్ఎంపీ డాక్టర్ పాడిబెట్టి నర్సింహులుపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, బాధితులు కోరడంతో కారణాలు తెలుసుకోవడం కోసం గ్రామస్తులను కలువగా వారు తెలిపిన వివరాల ప్రకారం ఆర్ఎంపీ డాక్టర్గా క్లినిక్ నడుపుతూ పట్టపగలే మద్యం సేవించి రోగులను చూస్తున్నాడని, సులభంగా నయమయ్యే వ్యాధులను కూడా తీవ్రత ఎక్కువగా ఉందని రోగులను భయభ్రాంతులకు గురిచేస్తూ కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాడని బాధితులు,గ్రామస్తులు తెలిపారు. ఇదే విషయంపై సంబంధిత జిల్లా మెడికల్ అసోసియేషన్ కి తెలుపగా వారు పలు విషయాలపై ఎంక్వేరీ చేసి సంబంధిత ఆర్ఎంపీ డాక్టర్ పై చర్యలు తీసుకున్నారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్నా ఆర్ఎంపి డాక్టర్ స్థానిక సిపిఎం నాయకులను కలవడంతో వారు గురువారం రోజు స్థానిక సోషల్ మీడియాలో అక్షర హాస్పిటల్ డాక్టర్ ఆర్ఎంపీ డాక్టర్లను తన హాస్పిటల్ కు గ్రామాలలో ప్రజలను తన ఆసుపత్రికి పంపడం లేదని, దానిపై కోపంతోనే సంబంధి డాక్టర్లపై జిల్లా మెడికల్ అధికారులతో కేసులు పెట్టిస్తున్నాడనే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఇప్పటికైనా నేను ఏ ఒక్క ఆర్ఎంపీ డాక్టర్ ని మా ఆసుపత్రికి పేషెంట్లను పంపమని గాని, పేషెంట్లను పంపిస్తే పర్సంటేజ్ ఇస్తా అని ఎక్కడైనా ఎవరు ముందైనా అన్నట్టు నిరూపిస్తే అక్షర హాస్పిటల్ భవనాన్ని మున్సిపల్ అధికారులకు అప్పగించి ఈ నాలుగు మండలాల ప్రజలకు చేతులు జోడించి నమస్కరించి ఈ ప్రాంతం నుండి వెళ్ళిపోతానని సవాల్ చేశారు. ఈ నాలుగు మండలాల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ నిమిత్త ఫీజులతో వైద్యం చేస్తూ వారి మనసులలో స్థానాన్ని ఏర్పరచుకున్నానని అలాంటి తనపై ఈ విధంగా ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసమో వారికే తెలియాలి. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు సంబంధించిన ఆర్ఎంపీ డాక్టర్లు పాల్గొని అక్షర హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్ సంతోష్ కుమార్ తమకు ఇలాంటి ఇబ్బందులను గాను, పేషెంట్లను వారి ఆసుపత్రికి పంపమని ఇప్పటివరకు చెప్పలేదని తెలిపారు.

# అంగన్వాడి స్కూల్ బిల్డింగ్ రిపేర్ కోసం రెండు లక్షల 50 వేలు విడుదల

మేకార్తి దినపత్రిక జనవరి 8.



పుల్కల్ : మండలం గొంగ్లూర్ గ్రామంలోఅంగన్వాడీ బిల్డింగ్ స్కూల్ రిపేర్ కోసం 2 లక్షల 50 వేల రూపాయలు శాంక్షన్ అయినవి. జణూా గారు ఙజుజు గారికి ఫోన్ చేసి స్కూల్లో పిల్లలకు మన ఇండ్లలో ఉన్నట్టు నార్మల్ గా వేసుకునే బండలు కాకుండా స్మూత్ బండలు వెయ్యండి. గోడలు క్రాక్, అలాగేపైన కొంచెం స్లాబ్ కూడా పాడైంది ఎక్కడైతే ప్రాబ్లం ఉందో అదంతా చూసి పూర్తి చెయ్యండి అని చెప్పింది కానీ ాజు కోటేశ్వర రావు, కాంట్రాక్టర్ వాళ్ల ఇష్టమొచ్చినట్టు చేసుకుంటూ అంగన్వాడీ ఆయాతోనే సిమెంట్ వేసిన దెగ్గర వాటర్ పట్టిస్తున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న పల్లె. కిష్టయ్య గారు వెంటనే జణూా, ఙజుజు, గారిని కలిసి విషయం చెప్పగానే ాజు గారు అంగన్వాడీ స్కూల్ ని సందర్శించి కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడి జణూా గారు చెప్పినట్టుగా పనులు చేయించుమని చెప్పి వెళ్లారు.

# నేడు,రేపు మున్సిపల్ ఆఫీసుల్లో ఆల్ పార్టీ మీటింగ్స్..?

- రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించబోయే.
117 మున్సిపాలిటీలు,
- 6 కార్పొరేషన్లలో ఆల్ పార్టీ నేతల మీటింగ్స్ నిర్వహించనున్నారు.

మేకార్తి దినపత్రిక జనవరి 8.

ఈ మేరకు ఇప్పటికే మున్సిపాలిటీల పరిధిలో ఉండే బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఇతర పొలిటికల్ పార్టీల నేతలకు ఆహ్వానాలు పంపించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్లలో ఆల్ పార్టీ మీటింగ్స్ నిర్వహించనున్నారు. అనంతరం జనవరి10న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా వార్డులు, పోలింగ్ స్టేషన్ల ప్రకారం ఫైనల్ ఓటర్ లిస్టులు ప్రకటిస్తారు.అలాగే ఎన్నికలకు సంబంధించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లు, పోలింగ్ ఆఫీసర్లు, సెక్టార్ ఆఫీసర్ల నియామకం కోసం ఉద్యోగుల జాబితా సిద్ధం చేస్తున్నారు.



# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు.

సంగారెడ్డి మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి..

మేకార్తి దినపత్రిక జనవరి 8.



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం - 2026 ను పురస్కరించుకొని, నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలపై వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు మంగళ వారం నాడు సంగారెడ్డి మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కల్పించడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. అన్ని రంగాలలో మగవాళ్ళతో సమానంగా రాణిస్తున్న మహిళలు, మోటార్ రంగంలో కూడా మగవారికి సమానంగా రాణిస్తూ, స్కూటీ, కార్ డ్రైవింగ్ కూడా చేస్తున్నారని, ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిభందనలు పాటించి, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలని, విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షతంగా ప్రయాణం చేయాలని విద్యార్థులకు సూచించారు
ఈ కార్యక్రమంలో మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. అరుణ భాయ్, వైస్ ప్రిన్సిపల్ రామిరెడ్డి, కోఆర్డినేటర్ డా. వరలక్ష్మ, ప్రోగ్రాం ఆర్గనైజర్ శిల్పవల్లి, ట్రాఫిక్ ఎస్ఐ రాములు, సిబ్బంది, 150 మంది స్టూడెంట్స్ ఉన్నారు.

# శంకుస్థాపన పనులు పరిశీలిస్తున్న డీపీఎం రమేష్ బాబు

మేకార్తి దినపత్రిక జనవరి 8.



సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల్, మరవెల్లి గ్రామంలో ఈరోజు శంకుస్థాపన పనులను తనిఖీ చేయడానికి డిపిఎం రమేష్ బాబు నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా, రెండు ఖైపి సెంటర్ల రైతులు పండించిన పంట నిల్వ చేసుకోవడానికి గోదామును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ‹సంగమేశ్వర్ మరవెల్లి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తాను› అని చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వెండికొలు భూమయ్య, సిసి మానెమ్మ, విఓఏ లు.టి లక్ష్మ, ధనలక్ష్మ, రాజు పటేల్, మాజీ ఉప సర్పంచ్ చాకలి బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి . జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య

మేకార్తి దినపత్రిక జనవరి 8.

సంగారెడ్డి, జనవరి 6:రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి బాధ్యతతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమించబడిన నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్ధతపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సంబంధిత నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందుగానే సిద్ధంగా ఉండాలని, తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా అలసత్వానికి తావివ్వ కూడదని హెచ్చరించారు.నోడల్ అధికారులు మరోసారి తమకు కేటాయించిన బాధ్యతలను పునఃసమీక్షించుకుని,



ఎన్నికల నియమ నిబంధనలను క్షణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలని, చిన్న తప్పిదం కూడా జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

# వివాహ డిన్నర్ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు డా పట్లోల సంజీవ రెడ్డి .వారి సోదరులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి . పట్లోల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు

మేకార్తి దినపత్రిక జనవరి 8.



నియోజకవర్గం కల్హేర్ మండలం బీబీపేట్ గ్రామం చెందిన ఆప్తుడు (ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు) ఖజామియా గారి కుతురి వివాహ డిన్నర్ వేడుక సాయిబాబా ఫంక్షన్ హల్ చీఖణ మున్సిపాలిటీ లో పాల్గోని ఖాజామియా కు మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు. పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు గారు ఖజామియా గారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. వారితోపాటు నర్సింహా రెడ్డి సీడీసీ మాజీ చేర్మెన్. వెంకట్ సాగర్. శంకర్ సెట్ మాజీ మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ .పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ.రాజు సెట్.సంగు పటేల్. ప్రసన్న. మల్లారెడ్డి సర్పంచ్.జీవుల నాయక్. పండరి నాయక్ మాజీ ఎంపీపీ లు . బీ రాజు. జ్ఞానేశ్వర్ పాటిల్.అంజిరెడ్డి. శివారెడ్డి. హన్మంత్. ఆరిఫ్ . రమేష్ తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా దమ్మపేటలో హెల్మెట్‌పై అవగాహన

హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాల పై ప్రజలతో కలిసి పోలీసులు ర్యాలీ

మేకార్తి దినపత్రిక జనవరి 8.





ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడకం పై అవగాహన కోసం పోలీసులు గ్రామస్తులతో కలిసి హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీని మంగళవారం దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి వరకు వెళ్ళి, తదనంతరం మందలపల్లి వెళ్ళి వచ్చి దమ్మపేటలో ప్రధాన కూడలి రాజీవ్ గాంధీ సెంటర్ వద్ద అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు మరియు సబ్ ఇన్స్పెక్టర్ విజయ సాయి రెడ్డిలు మాట్లాడుతూ ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరి అని, ప్రతి ఒక్కరూ రక్షణ చర్యలలో భాగంగా ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు ప్రతి పౌరుడు తన భద్రతకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మీరు క్షమంగా వెళుతున్నా అవతలి వ్యక్తులు ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి బైక్ లు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్నారన్నారు. ఈ ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వలన తలకు ఎక్కువగా గాయాలై రోడ్డు ప్రమాదాల్లో దేశంలో సంవత్సరం కి సుమారు 7 లక్షలు మంది చనిపోతున్నారన్నారు అని, కాళ్ళు చేతులు విరగొట్టుకునేవాళ్లు లక్షల్లో నమోదు అవుతున్నారు. సామన్యులు ఎక్కువగా ద్వి చక్ర వాహనాలు నడుపుతూ ఆర్థికంగా చితికిపోతున్నారు అన్నారు. రోడ్డు పై ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి అనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమంని నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా నాయకులు చిన్నశెట్టి యుగంధర్ మాట్లాడుతూ తన కొడుకు పవన్ రోడ్డు ప్రమాదంలో మరణించినప్పటి నుండి తనవంతు బాధ్యతగా ఇప్పటి వరకు 500 పైగా హెల్మెట్ లు పంపిణీ చేశాను అన్నారు. అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో హెల్మెట్ వాడకం పెంచుతున్నాను అన్నారు. ఈ ర్యాలీలో పగడాల రాంబాబు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చాట్ల శ్రీనివాసరావు, బత్తుల సాయి, గ్రామస్తులు పార్టీ నాయకులు దేవయ్య, గట్ల నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, వేముల శ్రీను, చిలుకబత్తుల లక్ష్మణరావు, పర్సా రామేశ్వరరావు, బలగాని శ్రీను, అనంత రాంబాబు, వనమాల శ్రీనివాసరావు, గొర్రెపాటి బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళ వారం నాడు బక్కి వెంకటయ్య తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ చింత ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యే ను మర్యాదపూర్వ కంగా కలిశారు

మేకార్తి దినపత్రిక జనవరి 8.



చింతా ప్రభాకర్ సంగారెడ్డి శాసనసభ్యులు బక్కి వెంకటయ్య ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ఆహ్వానించి పూల బోకే అందించి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

# టిఆర్ఎస్. ఉప్పరి మోహన్ సాగర్. మాజీ ఎమ్మెల్యే.పరామర్శ

మేకార్తి దినపత్రిక జనవరి 8.



కల్హేర్ మండలం ఖానాపూర్(ఖ) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పరి మోహన్ సాగర్ ను నారాయణఖేడ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూన విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బాలరాజు, అశోక్ రెడ్డి, ప్రశాంత్ సాగర్, బ్రహ్మం, మానిక్ ప్రభు ఆసుపత్రి యాజమాన్యం తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మేకార్తి దినపత్రిక జనవరి 8.



ఈరోజు సంగారెడ్డి జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు ఈరోజు హైదరాబాద్ నుండి ఉదయం 10:30కు కోహిర్ మండలం సజ్జపూర్ గ్రామానికి చేరుకొని బ్యాగరి రాములకు నష్టపరిహారం పంపిణీ చేసి అనంతరం 11 గంటలు జహీరాబాద్ మండలం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ జూనియర్ కళాశాలను సందర్శించారు. తదుపరి సంగారెడ్డి కలెక్టరేట్ కు చేరుకొని మధ్యాహ్నం రెండు గంటలకు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో భూ సమస్యలు అట్రాసిటీ కేసులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ఆర్ ఓ ఆర్ అమలు బ్యాక్లాగ్ ఖాళీలు తదుపరి అంశాలపై సమీక్షంచారు. ఈ సమావేశంలో డివిఎంసి మెంబర్స్ జిల్లా అధికారులు ఆర్డీవోలు తాసిల్దార్లు ఎంపీడీవోలు డిసిఒలు ఆర్ సి ఓ లు సంగారెడ్డి జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్లు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ / పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి కానుక - కీలక హామీ అమలు..!!

మేకార్తి దినపత్రిక జనవరి 8.
తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి వేళ కీలక నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వచ్చిన తరువాత వరుసగా పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న హామీల అమలు పైన ఫోకస్ చేసింది. ఉద్యోగుల బకాయిలను ప్రతీ నెలా నిర్దేశించిన మొత్తంలో విడుదల చేస్తోంది. మహిళలకు ఆర్ధికంగా చేదోడుగా నిలిచేందుకు ప్రభుత్వం కొత్త కార్యక్రమాలను సిద్దం చేస్తోంది. అదే సమయం లో ప్రస్తుత పథకాల అర్హత ఉండీ.. లబ్దిదారులు కాలేకపోయిన వారికి మరో ఛాన్స్ ఇవ్వాలని తాజా గా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కీలక ప్రకటన చేసింది. దీని ద్వారా గతంలో ఇచ్చిన హామీ దిశగా కార్యాచరణ ప్రారంభించింది. తెలంగాణ ప్రభుత్వం సంక్షమ పథకాల అమలు విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మ పథకాలకు అర్హత ఉన్నా ఇప్పటికీ లబ్ది పొందినవారి కోసం మరో అవకాశం కల్పించాలని డిసైడ్ అయింది. అర్హత ఉన్న అందరికీ అవకాశం ఇవ్వాలని తాజాగా నిర్ణయం తీసుకుంది. అందు కోసం వీరి నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు కొత్తగా విధి విధానాలు ఖరారు చేసింది. ప్రతీ మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసుల్లో ప్రజా పాలన అధికారులను నియమించిన ప్రభుత్వం వీరి ద్వారా మీరు పథకాలను దరఖాస్తు



చేసుకోవచ్చని వెల్లడించింది. దరఖాస్తులను అధికారులు పరిశీలించి మిమ్మల్ని ఆయా పథకాల లబ్దిదారుల జాబితాల్లో చేర్చనున్నారు. గతంలో కొంతమందికి రేషన్ కార్డులు లేకపోవడం, వివరాల్లో తప్పులు దొర్లడంతో పథకాలకు అర్హత సాధించలేకపోయిన విషయాన్ని ప్రభుత్వం గుర్తించింది. తమ ప్రభుత్వంలో లబ్దిదారులకు అందరికీ పథకాలు అందిస్తామని ఇచ్చిన హామీ అమలుకు కట్టుబడి ఉన్నాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా, ప్రభుత్వం ఈ తాజాగా కొత్త రేషన్ కార్డులను జారీ చేసింది. దీంతో కొత్తగా రేషన్ కార్డు వచ్చినవారు ప్రభుత్వ పథకాలకు అర్హత సాధించారు. దీంతో కొత్తగా రేషన్ కార్డు పొందినవారు ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఎంపీడీవో ఆఫీసులను సంప్రదించి దరఖాస్తు పెట్టుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఇక మున్సిపల్ వార్డుల్లో కూడా ప్రజా పాలన అధికారులను నియమిం చింది. వీరికి కూడా దరఖాస్తులను సమర్పించవచ్చని అధికారులు వెల్లడించారు.

# రాయికోడ్ మండల నూతన ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక.

మేకార్తి దినపత్రిక జనవరి 8.
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల నూతన ప్రెస్ క్లబ్ ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా నాట్కరి బకప్ప, అధ్యక్షుడిగా నదరి రమేష్, ఉపాధ్యక్షుడిగా షెట్కార్ సాయిరాం, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా




అనీల్, సంయుక్త కార్యదర్శిగా ఆనంద్, సలహాదారులుగా ఇందూరి విఠల్, రాజు, సభ్యులుగా ప్రవీణ్, శ్రీను, కిరణ్ లను ఎన్నుకున్నారు.

# చైనీస్ మాంజాపై సంపూర్ణ నిషేధం

**- వాడితే కఠిన చర్యలు: గీసుగొండ పోలీసుల హెచ్చరిక**

మేకార్తి దినపత్రిక జనవరి 8.
ప్రభుత్వం, న్యాయస్థానాల ఆదేశాల మేరకు చైనీస్ మాంజా (నైలాన్ దారం) వాడకంపై పూర్తిస్థాయిలో నిషేధం అమలులో ఉందని గీసుగొండ పోలీస్ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చైనీస్ మాంజాను ఉపయోగించవద్దని ఆయన హెచ్చరించారు. నైలాన్‌తో పాటు గాజు పూతతో తయారయ్యే ఈ మాంజా



అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు, రహదారులపై నడిచేవారు, చిన్నపిల్లలు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉందని, కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవించినట్లు పేర్కొన్నారు. పక్షులు, జంతువులు కూడా ఈ మాంజా వల్ల గాయపడుతున్నాయని తెలిపారు. చైనీస్ మాంజా కారణంగా రోడ్డు ప్రమాదాలు పెరగడమే కాకుండా విద్యుత్ తీగలకు తగిలి కరెంట్ అంతరాయాలు, అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని హెచ్చరించారు. ఈ మాంజాను తయారు చేయడం, అమ్మకం, నిల్వ, రవాణా, వినియోగం అన్నీ చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జైలు శిక్షతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. పిల్లల భద్రత దృష్ట్యా తల్లిదండ్రులు పత్తి దారంతో తయారైన గాలిపటాల దారం మాత్రమే ఉపయోగించేలా చూడాలని పోలీసులు సూచించారు. చైనీస్ మాంజాను అక్రమంగా అమ్ముతున్నా లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే చర్యలు తీసుకుంటామని గీసుగొండ పోలీసులు హెచ్చరించారు.

# కుంపులో విజయం సాధించిన అందోల్ విద్యార్థులు.

**- అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుంపులో 11 మంది బెల్ట్ సర్టిఫికెట్లను సాధించారు**
**- మాస్టర్ మురళి.**

మేకార్తి దినపత్రిక జనవరి 8.
అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కుంపులో విజయం సాధించారు. వారియర్ మార్చర్ ఆర్ట్స్ వంటి యుద్ధ క్రీడల్లో అమ్మాయిలు రాణించడంలో ఆత్మ స్థైర్యాన్ని




తోపాటు జీవితంలో ఉన్నత విజయాలు సాధించాలని ప్రధానోపాధ్యాయులు దేవిదాస్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో నిర్వహించిన మార్చల్ ఆర్ట్స్ అకాడమీ ఇండియా రాష్ట్రస్థాయి బెల్ట్ ఎగ్జామ్ లో అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు బెల్టు సర్టిఫికెట్ సాధించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మురళి, పిటి కృష్ణ, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికలు అందరికీ సవాళ్లే.

**- 5,6,7, వార్డుల కౌన్సిలర్స్ అభ్యర్థులు సమరానికి సై తగ్గేదే లేదు.**
**- అందోల్ జోగుపేట మున్సిపల్ లోని 5 6 7 వార్డుల అభివృద్ధికై మేము వస్తున్నాం**

మేకార్తి దినపత్రిక జనవరి 8.
అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ రాకముందే ఎన్నికల వేడి మొదలైంది. అందోల్ గ్రామంలో వార్డులకు సంబంధించి యువకులు రసవత్తరంగా ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. 5 వార్డు నుంచి తుడుం అశోక్, పుర్ర శ్రీనివాస్ కాంగ్రెస్ నుండి బరిలోకి దిగుతున్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నుండి తాలూకా లక్ష్మణ్ 5 వార్డులో బరిలోకి దిగుతున్నాడు. 6వ వార్డ్ బీసీ జనరల్ వస్తే 6వార్డు నుంచి రొయ్యల శ్రీనివాస్, రాచకొండ శివకుమార్, బరిలో మేముంటామని విల్లు తెలియజేస్తున్నారు. ఎస్సీ రిజర్వుడు వస్తే జెల్ల భాగయ్య బరిలో ఉంటానని ఈయన ధీమ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు వచ్చిన రాకున్నా రెబల్ గా ఎన్నికల అభ్యర్థి బరిలోకి దిగుతామని అన్నారు .7వార్డ్ నుండి సంపత్, మల్లేశం వీరిద్దరు 7వ వార్డ్ నుంచి బరిలోకి ఉన్నారు. ఓకే కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు ముగ్గురు బరిలో ఉంటున్నారు. మరి టికెట్ ఎవరికి అనేది ఎవరికీ వారే ధీమ వ్యక్తం చేసుకుంటున్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఉంటాయా లేక ఎవరికి మగ్గుచూపు చూపుతాడు అనేది అయోమయంలో యువ నాయకులు ఉన్నారు. ఏది ఏమైనా మున్సిపల్ ఎలక్షన్లో యువతకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్నట్టు ఓటర్లు గుసగుసలాడుతున్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అయినా టిఆర్ఎస్ పార్టీ అయినా మనుషుల మధ్యలో ఉండి, కష్టసుఖాలు ఉన్నవారికి ఓట్లు వేసి గెలిపిస్తామని యువతకి ఎక్కువ అవకాశం ఉంటుందని అందోల్ గ్రామంలో వార్డులకు సంబంధించిన ఓటర్లు గుసగుసలాడుతున్నారు.

# మున్సిపల్ ఎన్నికల పై ముందస్తు సమావేశం - కమిషనర్ రవీందర్

మేకార్తి దినపత్రిక జనవరి 8.



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మునిసిపల్ సాధారణ ఎన్నికల నిర్వహణ కొరకు సోమవారం నాడు అందోల్ జోగిపేట మున్సిపల్ ఆఫీస్ లో ముందస్తు సమావేశం కమిషనర్ రవీందర్ నిర్వహించారు. ఓటరు డ్రాఫ్ట్ రోల్ ను మునిసిపల్ కార్యాలయములో విడుదల చేశారు. ఈ జాబితాలను తేదీ 05.01.2026 వరకు అభ్యతరాలను స్వీకరించుటకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నాడు మునిసిపల్ పరిధి లోని గుర్తింపు పొందిన రాజకీయ ప్రజా ప్రతినిధులతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# సింగూర్ ప్రాజెక్టు లో చేపపిల్లలను వదిలిన అధ్యక్షులు

**పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి**

మేకార్తి దినపత్రిక జనవరి 8.
ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయినా సింగూర్ ప్రాజెక్ట్ లో చేప పిల్ల లను వదిలిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి ముందుగా ప్రాజెక్టు సమీపంలో గంగమ్మ తల్లికి కొబ్బరికాయ కొట్టి చేప పిల్లల కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. అనంతరం పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులు చేప లను పట్టుకొని జీవన ఉపాధి కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడానికి, ఉపాధి కల్పించడానికి ఉచితంగా చేప పిల్లలను ప్రభుత్వ చెరువులలో ప్రాజెక్టులలో పంపిణీ కార్యక్రమం, మొదలుపెట్టిందన్నారు దీనివల్ల చేపల ఉత్పత్తి పెరిగి మత్స్యకారులు ఆర్థికంగా బలపడతారు. అనంతరం సింగూర్ గ్రామ సర్పంచ్ నందికంటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధి మరియు జీవనోపాధి మెరుగుపరచడం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చెరువులలో ప్రాజెక్టులలో చేపల ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం వలన మత్స్యకార సంఘములో సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రభుత్వం ఈ కార్యక్రమం మొదలుపెట్టారు అని అన్నారు. ప్రభుత్వ చెరువులలో



ఉచితంగా బొత్స రౌటలు. మిర్గాలు చేప పిల్లలను (100% సబ్సిడీ) ప్రతి ఆర్థిక సంవత్సరంలో చేప పిల్లల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది అని అన్నారు. ఈ కార్యక్రమం పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న గారి దుర్గారెడ్డి ఉపాధ్యక్షులు తలారి అంజయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు డిసిసిబి మాజీ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్, కమల్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, ఇమ్రాన్, ఉదయ్ కుమార్, సింగూర్ గ్రామ సర్పంచ్ నందికంటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎర్ర శేఖర్, మన్నే మధుసూదన్, పడమటి యాదగిరి, ఇటిక్యాల సురేందర్ గౌడ్, ప్రభుత్వ అధికారులు మండల ఎం పి ఓ వెంకటరెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ బిక్షపతి, మత్స్యశాఖ సంఘం జిల్లా చైర్మన్ గున్నా నర్సింలు. ఏటీఎం జిల్లా మత్స్యశాఖ ఆరే మధుసూదన్ మరియు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు మత్స్యశాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పతంగి ఎగరేస్తుండగా బాలుడికి కరెంట్ షాక్

మేకార్తి దినపత్రిక జనవరి 8.
గాలిపటం ఎగరేస్తుండగా ఆరేళ్ల బాలుడు కరెంట్ షాక్కు గురైన ఘటన సంగారెగడ్డి (ఱ) ఆందోల్(వీ) డాకూర్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక డబుల్ బెడ్ రూమ్ వద్ద బాలుడు పతంగి ఎగురవేస్తుండగా సమీపంలోని హైటెన్షన్ వైరుకు దారం చుట్టుకుంది. దీంతో గట్టిగా లాగడంతో కరెంట్ షాక్కు గురయ్యాడు. బాలుడిని సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం న్ణలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

**- పొట్టకూటి కోసం వెళ్లిన వారికి చేదు అనుభవం**

మేకార్తి దినపత్రిక జనవరి 8.
అశ్వరావుపేట :పొట్ట కూ టి కోసం వలస వెళ్లిన ఆ కుటుంబానికి చేదు అనుభవం ఎదురయింది. ఉన్న ఊరిలో ఉపాధి అవకాశాలు దొరక ఇల్లు కట్టడమే కష్టంగా మారిన ఆ కుటుంబం పని వెతుక్కుని వేరే ప్రాంతానికి వెళ్తే అక్కడ అనుకోని సంఘటన జరిగి ఇప్పుడు నానా ఇబ్బందులు పడుతున్నారు. పూట గడవడమే కష్టంగా మారిన ఆ కుటుంబం పై తమ కుమార్తె ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు లేక సతమతమవుతున్నారు దాతలు ఎవరైనా ముందుకొచ్చి సాయం చేస్తారేమో అనుకొని ఎదురుచూస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ,మండలం,నందిపాడు గ్రామం ఉపాధి పనుల కోసం దేరంగుల ప్రసాద్ తన కుటుంబంతో కలిసి చీపురుగూడెంకు వ్యవసాయ పనుల నిమిత్తం శుక్రవారం సాయంత్రం వెళ్లారు. తమ ఐదేళ్ల పాప జాను పొరపాటున వేడివేడి నీళ్లలో పడటంతో శరీరంపై బాగా గాయాలయ్యాయి.



వెంటనే పాపను కొత్తగూడెంలో చేర్పించగా అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు పంపించారు. ఇల్లు గడవక నానా యాతన పడుతున్న ఆ కుటుంబంపై మోయరాని భారం పడింది. తమ పాప చికిత్స కోసం దాతలు దయార్త హృదయం కలవరు ఆపదలో ఆదుకునే పెద్ద మనసు కలిగిన వారు ఎవరైనా తమకు సాయం చేయకపోతారా అంటూ నిరీక్షస్తున్నారు. దాతలు ఎవరైనా ఉంటే గొంది అలివేణి -9398227663 నంబర్ కు ఆర్థిక సాయం పంపించాలని వేడుకుంటున్న బాధితులు.

# రక్త దానం చేసిన ఏఆర్ కానిస్టేబుల్ నవీన్

మేకార్తి దినపత్రిక జనవరి 8
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
సిద్దిపేట పట్టణానికి చెందిన వ్యక్తి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ నవీన్ వెంటనే స్పందించి సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న




అతని యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంతార చాప్టర్ 1 ఈసారి తెలుగు బిజినెస్ ఎంత?



కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి లీడ్ రోల్ లో తెరకెక్కిన కాంతార మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. చిన్న చిత్రంగా కొన్నాళ్ల క్రితం విడుదలైన ఆ సినిమా పెద్ద విజయం సాధించింది. దాదాపు రూ.400 కోట్లకు పైగా రాబట్టి బాక్సాఫీస్ వద్ద ఓ రేంజ్ లో అలరించింది. ఇప్పుడు ఆ మూవీకి ప్రీక్వెల్ రూపొందుతోంది.కాంతార చాప్టర్ 1గా వస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుండగా.. అక్టోబర్ 2వ తేదీన థియేటర్స్ లో విడుదల కానుంది. కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో రిలీజ్ కానుండగా.. రూ.200 కోట్లతో రూపొందించినట్లు తెలుస్తోంది.రూ.16 కోట్లతో నిర్మించిన మొదటి భాగంతో పోలిస్తే.. ప్రీక్వెల్ బడ్జెట్ అనేక రెట్లు ఎక్కువ. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ కూడా అదే రీతిలో జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏపీ, తెలంగాణలో హక్కుల కోసం దాదాపు రూ.100 కోట్లకు పైగా అమ్ముడుపోయినట్టు సమాచారం. ఇది కొన్ని హీరోల సినిమాల బడ్జెట్ తో సమానం.నైజాంలో రూ.40 కోట్లు, ఉత్తరాంధ్రలో రూ.45 కోట్లు, సీడెడ్ లో రూ.15 కోట్లకు రైట్స్ అమ్ముడైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తొలి భాగం సూపర్ సక్సెస్ కావడంతో ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. మేకర్స్ కూడా వాటిని ఫుల్ గా పెంచుతున్నారు. అందుకే ప్రీక్వెల్ గా భారీ స్థాయిలో బిజినెస్ జరిగినట్లు అర్థమవుతోంది.అయితే అప్పట్లో కాంతార మూవీకి తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ రూ.2 కోట్లకు పైగా జరిగింది. బ్రేక్ ఈవెన్ టార్గెట్ రూ.2.30 కోట్లుగా ఫిక్స్ అవ్వగా.. కాంతార మూవీ రూ.58.60 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. రూ.29.62 కోట్ల షేర్ ను సొంతం చేసుకోవడంతో సినిమాను రిలీజ్ చేసిన గీతా ఆర్ట్స్ సంస్థ ఓ రేంజ్ లో లాభాలను అందుకుంది.ఇప్పుడు ప్రీక్వెల్ బ్రేక్ ఈవెన్ మార్క్ ను అందుకోవాలంటే రూ.170 కోట్ల గ్రాస్ వసూలు చేయాలని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. పాజిటివ్ మౌత్ టాక్ ఫుల్ పాజిటివ్ గా వస్తే అది సాధ్యమవ్వడం సులభమే. అయితే పవన్ కళ్యాణ్ ఓజీ మూవీ రిలీజ్ అయిన వారం రోజులకు కాంతార ప్రీక్వెల్ రానుంది. మరి ఎలాంటి వసూళ్లు సాధిస్తుందో.. ఎంతటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# మరో ఉద్యోగం వెతుక్కోవాలేమో అనుకున్నా!


కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ ఇప్పుడో సంచలనం. వరుసగా పాన్ ఇండియా చాన్సులందుకుంటూ తానో బ్రాండ్ గా వెలిగిపోతుంది. సప్తసాగరాలు చిత్రం తర్వాత సౌత్ లో వచ్చిన అసాధారణ గుర్తింపుతోనే ఇది సాధ్యమైంది. నటిగా ఊహించని అవకాశాలే అందుకుంటుంది. -కాంతార చాప్టర్ 1-డ్రాగన్,-టాక్సిక్- ఇవన్నీ ఆన్ సెట్స్ లో ఉన్న చిత్రాలు. త్వరలో మురగదాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న -మద రాసి-తోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. వీటికంటే ముందే కన్నడలో కొన్ని సినిమాలు చేసింది.తెలుగులో -అప్పుడో ఇప్పుడో ఎప్పుడో- అంటూ మరో సినిమా కూడా చేసింది. అమ్మడి అందం , అభినయానికి సౌత్ ఇండస్ట్రీ ఫిదా అయింది. ట్యాలెంట్ తో బ్యూటీ కూడా కలిసి రావడంతో గొప్ప అవకాశాలు అందుకోగ్లుతుంది. అయితే ఇలా వరుసగా అవకాశాలు అందుకోవడం తన వరకూ ఓ లక్కీ గాళ్ గానే చెప్పుకొచ్చింది. సప్తసాగరాలు దాటకుండా మరో సినిమా గురించి మాట్లాడం ఎంత మాత్రం భావ్యం కాదంది. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపుతోనే కొత్త అవకాశాలెన్నో వచ్చాయంది.ఆ సినిమా గురించి మాట్లాడకుండా మరో సినిమా గురించి మాట్లాడే స్థాయికి తాను ఇంకా చేరలేదంది. అయితే ఆ స్థాయిని దాటి పైకి వెళ్తానని తాను ఎప్పుడూ ఊహించలేదంది. సప్తసాగరాలు తర్వాతే కొత్త అవకాశాలు వచ్చాయంది. %-%ఒకవేళ ఆ సినిమా తర్వాత అవకాశాలు రాకపోయి ఉంటే మరో ఉద్యోగం చేసుకోవాల్సిందే. ఇక్కడే ఉండి అనవసరంగా సమయం వృద్ధా చేసుకోవాలని ముందు నుంచి అనుకోలేదని, ఓ ప్రయత్నం చేద్దామని వచ్చినట్లు తెలిపింది.అదృష్టం కొద్ది అవకాశాలు రావడంతోనే బిజీ నటిగా మారినట్లు తెలిపింది. సాధారణంగా సక్సెస్ వచ్చిన తర్వాత కొందరు కెరీర్ వెనక్కి వెళ్లడానికి ఆలోచిస్తారు. గతాన్ని వర్తమానంతో ముడి పెట్టి మాట్లాడటానికి తడబడతారు . అవసరాలు తీర్చిన ఇండస్ట్రీనే మర్చిపోయిన వారు చాలా మంది ఉన్నారు. కానీ రుక్మిణి వసంత్ మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తోంది. అమ్మడి వ్యాఖ్యల ద్వారా తన లో డౌన్ టూ ఎర్త్ క్వాలిటీ బయట పడుతుంది.



# నాని.. న్యూ కిర్రాక్ లుక్!



నేచురల్ స్టార్ నాని - టాలెంటెడ్ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ది ప్యారడైజ్ పై రోజు రోజుకి హైప్ పెరుగుతోంది. దసరా వంటి రా రస్టిక్ హిట్ తర్వాత మళ్ళీ ఈ కాంబినేషన్ కలవడం మాస్ ఆడియెన్స్ కు ఫుల్ ట్రీట్ అందుతుందని చెప్పవచ్చు. గ్లోబల్ స్టాండర్డ్స్‌లో సినిమా ప్లాన్ అవ్వడం వల్ల అంచనాలు రెట్టింపయ్యాయి. 2026 మార్చి 26న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ అవ్వబోతున్న ఈ సినిమా నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.ఇప్పటి వరకు మేకర్స్ రా స్టేట్‌మెంట్ గ్లింప్స్, మొదటి లుక్ పోస్టర్ వదిలారు. అవి సోషల్ మీడియాలో రికార్డ్ స్థాయి రెస్పాన్స్ తెచ్చాయి. ఫ్యాన్స్ మాత్రమే కాదు, ట్రేడ్ వర్గాలు కూడా సినిమాపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. నాని ఈసారి కేరక్టర్ ప్రెజెంటేషన్‌లో కొత్తగా ఏం చేస్తాడా అనేది అందరి ఆసక్తిని రేకెత్తిస్తోంది.ఇక లేటెస్ట్ గా నాని షేర్ చేసిన లుక్ మాత్రం అంచనాలను మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. పొడవాటి గడ్డం, స్టైలిష్ బీనీ క్యాప్, కూల్ గ్లాసెస్‌తో నాని కనిపించిన ఈ లుక్ ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. ఆయన ఇంత రగ్డ్ అండ్ మోడర్న్ లుక్‌లో కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఇది నాని కెరీర్‌లోనే బెస్ట్ లుక్.. ఈ లుక్‌లో ఆయన గ్యాంగ్‌స్టర్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది.. అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి.నాని కోసం డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల ప్రత్యేకంగా ఒక బాడీ లాంగ్వేజ్, యాటిట్యూడ్ డిజైన్ చేశారని టాక్. ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కి తగ్గట్టే లీన్, మసిల్డ్ బాడీతో కనిపిస్తున్న నాని, తన క్యారెక్టర్‌లో పూర్తిగా మెల్ట్ అయినట్లు కనిపిస్తున్నారు. ఈ లుక్ వెనుక ఉన్న కష్టాన్ని ఫ్యాన్స్ గమనించి ఆయన డెడికేషన్‌ని ప్రశంసిస్తున్నారు.ది ప్యారడైజ్ కథ 1980ల కాలంలోని హైదరాబాదు గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంది. ఇందులో నాని సరసన కయాదు లోహార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మోహన్ బాబు, రాఘవ జూయల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ స్వరపరుస్తున్నందున, ఆల్బమ్‌పై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. మొత్తానికి, నాని కొత్త లుక్‌తో ది ప్యారడైజ్ పై హైప్ మాక్సిమమ్ లెవెల్‌కి చేరుకుంది. ఈ సినిమా నాని కెరీర్‌లో ఒక బిగ్ హిట్ గా నిలుస్తుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. మరి రాబోయే అప్డేట్స్ ఎలాంటి అంచనాలను క్రియేట్ చేస్తాయో చూడాలి.



# మాస్ రాజా తో క్లాసిక్ డైరెక్టరా?

జయాపజయాలతో సంబంధం లేకుండా మాస్ రాజా ఫుల్ స్పీడ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం మాస్ జాతరలో నటిస్తున్నాడు. ఈ సినిమా సెట్స్ లో ఉండగానే కిషోర్ తిరుమల దర్శకత్వంలో మరో కొత్త ప్రాజెక్ట్ పట్టాలెక్కించారు. ప్రస్తుతం ఈ రెండు సినిమా షూటింగ్ లతో రవితేజ బిజీగా ఉన్నాడు. వాటితో పని లేకుండా ఇంట్రెస్టింగ్ స్టోరీలు వస్తే వాటిని లాక్ చేసి పెడుతున్నారు. రైటర్లు..డైరెక్టర్లు ఇలా రెండు రకా లుగా వస్తోన్న స్టోరీల్లో నచ్చిన వాటిని లాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కళ్యాణ్ శంకర్ తో పాటు ఓ తమిళ దర్శకుడు కథకు కూడా ఒకే చెప్పినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది.ఇద్దరు చెప్పిన స్టోరీలు నచ్చడంతో చేద్దామనే మాట కూడా ఇచ్చినట్లు వినిపిస్తోంది. తాజాగా రవితేజ కాంపౌండ్ లో క్లాసిక్ డైరెక్టర్ శివ నిర్వాణ కూడా చేరడం ఆసక్తికరంగా మారింది. ఇటీవలే రవితేజకు ..శివ ఓ థ్రిల్లర్ స్టోరీ వినిపించాడుట. నచ్చడంతో ఆయన కూడా ఒకే చెప్పినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలి సింది. ఈ ప్రాజెక్ట్ ను నిర్మించడానికి మైత్రీ మూవీ మేకర్స్ ముందుకొస్తున్నట్లు సమాచారం. దీంతో రవితేజ-శివ నిర్వాణ కాంబో ఆసక్తికరంగా మారింది. డైరెక్టర్ గా శివ కు ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది.ఆయన క్లాసిక్ స్టోరీల డైరెక్టర్ . నిన్నుకోరి,మజలి,ఖుషీ, లాంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకున్నాడు. నానితో చేసిన ,టక్ జగదీష్, తో కొత్తగా ట్రై చేసినా వర్కౌట్ అవ్వలేదు. దీంతో మళ్లీ తనకు కలిసొచ్చిన లవ్ స్టోరీ ల వైపే వెళు _న్నట్లు ప్రచారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో మళ్లీ నాగ చైతన్య తో మరో సినిమా చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. నాగ చైతన్య తదుపరి చిత్రం కూడా శివతోనే ఉంటుందని వార్తలొచ్చాయి. ఇంతలోనే రవితేజ పేరు తెరపైకి రావడం ఆసక్తికరం.రవితేజ మాస్ ఇమేజ్ కు శివ పూర్తి కాంట్రాస్ట్. థ్రిల్లర్ జోనర్ అంటే శివకు కూడా ఇదే తొలిసారి. ఈజానర్లో ఆయన ఇంత వరకూ సినిమాలు చేయలేదు. ఇదే నిజమైతే ఓ కొత్త ప్రయత్నం చేస్తున్నట్లే. అయితే ఈ కాంబో చేతులు కలపడానికి మరింత సమయం పడుతుందా? లేదా? అన్నది రవితేజ చేతుల్లో పని. శివ కంటే ముందుగానే కల్యాణ్ కృష్ణ, తమిళ్ డైరెక్టర్లు క్యూ లో ఉన్నారు. వాళ్లను హెూల్డ్ లో పెట్టి శివతో రవితేజ ముందుకెళ్తేనే 2026 కల్లా పూర్తవుతుంది. లేదంటే? ఆ సినిమా గురించి ఇప్పట్లో ఆలోచించాల్సిన పనిలేదు.

# బాలయ్య హీరోయిన్ ఫ్యామిలీని చూడండి



సరిగ్గా పదేళ్ల క్రితం 'కంచె' సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. అంతకు ముందే తెలుగులో ఒక సినిమా, తమిళ్‌లో ఒకటి, హిందీలో ఒకటి సినిమాలు చేసినా కూడా రాని గుర్తింపు కంచె సినిమాలో నటించి నందుకు గాను వచ్చింది. కంచె సినిమా తర్వాత ప్రగ్యా జైస్వాల్ స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించు కుంటుందని అంతా భావించారు. కానీ కంచె తో వచ్చిన సక్సెస్‌ను, గుర్తింపును ఆమె సద్వినియోగం చేసుకోవడంలో విఫలం అయింది. అంతే కాకుండా ఆ తర్వాత చేసిన సినిమాలు చిన్నా చితకా సినిమాలు కావడంతో పాటు, అవి పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోక పోవడంతో ప్రగ్యా జైస్వాల్ ఆ తర్వాత పెద్దగా స్టార్‌డం పెరగలేదు అనే అభిప్రాయంను సినీ విశ్లేషకులు వ్యక్తం చేస్తూ ఉంటారు.ప్రగ్యా జైస్వాల్ గత పదేళ్లుగా సినిమాలు చేస్తూనే ఉంది. కానీ ఆమె చేస్తున్న సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలను అందుకోవడం లేదు. అంతే కాకుండా ఆమెకు గుర్తింపు తెచ్చి పెట్టే విధంగా మంచి ఆఫర్లు సైతం ఆమె దక్కించుకోవడం లేదు. అందుకే కంచె స్థాయిలో ఇప్పటి వరకు ఆమెకు మరే సినిమా కూడా స్టార్‌డం తెచ్చి పెట్టలేదు. వచ్చిన చిన్నా చితకా ఆఫర్లను ఆమె అంగీకరించడం తప్పుడు నిర్ణయం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటే, ప్రగ్యా కు అందం ఉన్నా లక్ లేకపోవడం వల్లే ఆఫర్లు ఎక్కువ రావడం లేదు అని అంటున్నారు. బాలకృష్ణతో ఇప్పటికే రెండు సినిమాలు చేసిన ఈమె మరిన్ని సినిమాలు స్టార్ హీరోలతో చేస్తే అప్పుడు కాస్త బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచే ప్రగ్యా జైస్వాల్ ఈసారి తన ఫ్యామిలీ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. అంతకు మించి తన తండ్రి పుట్టిన రోజును జరపడం వల్ల వార్తల్లో నిలిచింది. ఆకట్టుకునే అందంతో పాటు, అభినయం ఈమె సొంతం అని ఎప్పటికప్పుడు నెటిజన్స్ అంటూ ఉంటారు. కానీ ఈమెకు మాత్రం అంత స్థాయిలో గుర్తింపు మాత్రం దక్కలేదు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఈమె అందాల ఆరబోత ఫోటోలు ఎక్కువ అవుతున్నాయి. కనుక ముందు ముందు ఈమెకు మళ్లీ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రావచ్చు అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ప్రగ్యా జైస్వాల్ యంగ్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు అందుకోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.తాజాగా సోషల్ మీడియా ద్వారా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చిన్న ఫ్యామిలీతో ప్రగ్యా తన సంతోషాన్ని ఇలా పంచుకుంది. సాధారణంగానే అమ్మాయిలకు తండ్రులు చాలా ఎమోషన్ అంటారు. ప్రగ్యా షేర్ చేసిన ఈ ఫోటోలను చూస్తూ ఉంటే తండ్రితో ఆమెకు ఉన్న అనుబంధం ఏంటో అర్థం అవుతుంది. అంతే కాకుండా ఆమె తన కుటుంబ సభ్యులను ఎక్కువగా సోషల్ మీడియా ద్వారా చూపించదు. ఈసారి చూపించడం వల్ల అందరి దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలోనే కాకుండా మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ ప్రస్తుతం ఈ ఫోటోలు, ప్రగ్యా జైస్వాల్ గురించి చర్చ జరుగుతోంది. ప్రగ్యా జైస్వాల్ మరో పదేళ్లు ఇండస్ట్రీలో కొనసాగాలని, రాబోయే పదేళ్లు ఈ అమ్మడు బిజీగా ఉండాలని అంతా కోరుకుంటున్నారు. మరి అది సాధ్యమేనా చూడాలి.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com